http://www.agnidharanews.com

# అగ్నిధార

మంగళవారం 10 డిసెంబర్ 2024

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad


## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# 4 కోట్ల ప్రజల భావోద్వేగం



- ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ మాస్ వార్నింగ్
- తెలంగాణ తల్లి అంటే కేవలం భావన మాత్రమే కాదు
- చరిత్ర ఉన్నంత వరకు తెలంగాణ తల్లి నిలిచిపోవాలి: అసెంబ్లీలో రేవంత్ రెడ్డి
- తెలంగాణను ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ అన్న రేవంత్
- 4 కోట్ల ప్రజల భావోద్వేగం తెలంగాణ తల్లి అని వ్యాఖ్య
- చాకలి ఐలమ్మ, సమ్మక్క, సారలమ్మల స్ఫూర్తితో విగ్రహాన్ని రూపొందించామని వెల్లడి

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి, కోట్లాది ప్రజల ఆంకాంక్షలను సోనియాగాంధీ నెరవేర్చారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. మన దశాబ్దాల కలను నెరవేర్చిన గొప్ప నాయకురాలు సోనియా అని కితాబునిచ్చారు. సోనియా 78వ జన్మదినం సందర్భంగా ఆమెకు తెలంగాణ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు. డిసెంబర్ 9 తెలంగాణకు పర్వదినమని... 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించి ప్రకటన వచ్చిందని ఆయన చెప్పారు. నా తెలంగాణ... కోటి రతనాల వీణ అన్న దాశరథి మాటలు సత్యమని అన్నారు. ఏ జాతికైనా ఆ జాతి అస్తిత్వమే గుర్తింపు అని చెప్పారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తొలి రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. తెలంగాణ తల్లిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. "తెలంగాణ తల్లి వేరు, దేవత వేరు. ఏ తల్లికి కిరీటం ఉండదు. దేవతలకు మాత్రమే కిరీటం ఉంటుంది..ప్రభుత్వం ఆవిష్కరిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహాన్ని. తెలంగాణ గ్రామ దేవత పోచమ్మకు కిరీటం ఉంటుందా. ఈ విషయాన్ని జనాలకు వివరించాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ పోరాటంలో సకల జనులను ఏకం చేసింది తెలంగాణ తల్లి అని రేవంత్ అన్నారు. ప్రజలను నిరంతరం చైతన్యపరిచి, లక్ష్యసాధన వైపు నడిపిన తల్లి తెలంగాణ తల్లి అని చెప్పారు. తెలంగాణ తల్లికి గుర్తింపు లేదని... ప్రజాపోరాటాలకు ఊపిరి పోసిన మాతృమూర్తిని గౌరవించుకునేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. తెలంగాణ తల్లి అంటే కేవలం భావన మాత్రమే కాదని... 4 కోట్ల ప్రజల - మిగతా3లో



## రాష్ట్రాన్ని సంక్షేమం వైపు నడిపిస్తున్నాం

- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 'టీఎస్'ను 'టీజీ'గా మార్చాం
- ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుందన్న సీఎం
- ఉద్యమం రోజుల్లో 'టీజీ' అని రాసుకున్నామని వెల్లడి
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి
- సచివాలయం ప్రాంగణంలో 20 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ
- పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు
- అందెశ్రీని సన్మానించిన సీఎం రేవంత్ రెడ్డి



## మా తడఖా చూపిస్తాం..



- సుల్తాన్ బజార్ ఏసీపీ, సీఐ క్షమాపణలు చెప్పాల్సిందే..
- లేదంటే రేవంత్ రెడ్డికి మా తడఖా ఏంటో చూపిస్తాం.. ఆశాల వార్నింగ్
- అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తమకు రూ. 18 వేలు ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని నిరసన
- పోలీసులు తమకు క్షమాపణలు చెప్పకపోతే పరిస్థితి వేరేలా ఉంటుందని ఆశా వర్కర్లు హెచ్చరిక

## ఎల్ఐసీ ఏజెంట్లుగా మహిళలు



- మహిళలకు గుడ్ న్యూస్..
- ఎల్ఐసీ బీమా సఖి యోజన పథకం ప్రారంభం
- ప్రతి రంగంలోనూ మహిళలు రాణించేలా చేసేందుకు కట్టుబడి ఉన్నాం
- లింగ సమానత్వం, వివిధ రంగాల్లో మహిళా సాధికారతను మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు ఈ పథకాన్ని తీసుకువచ్చాం"
- భారతీయ గ్రంథాలు తొమ్మిదో సంఖ్యను అత్యంత శుభప్రదంగా భావిస్తాయి

## ఆర్బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా



- రేపటితో ముగియనున్న శక్తికాంత దాస్ పదవీకాలం
- ప్రస్తుతం రెవెన్యూ శాఖ కార్యదర్శిగా ఉన్న సంజయ్ మల్హోత్రా
- మల్హోత్రా నియామకానికి కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదం
- ఆర్బీఐ 26వ గవర్నర్‌గా మూడేళ్ల పాటు కొనసాగనున్న మల్హోత్రా

## ఏడాదిలో ఏం చేయకపోయినా సంబురాలా..



- కాంగ్రెస్ సర్కారుపై ఎమ్మెల్సీ కవిత ఫైర్
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇవ్వగలిగినన్ని హామీలు ఇచ్చింది
- వారి హామీలను నమ్మి ప్రజలు అధికారం కట్టబెడితే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా మరే ఒక్క హామీని కూడా ప్రభుత్వం నిలబెట్టుకోలేదు

# చరిత్రకు దర్పణంగా తెలంగాణ తల్లి

- తల్లి రూపకల్పనపై అసెంబ్లీలో బీఆర్ఎస్ మాట్లాడుతుందని అనుకున్నాం
- ఉద్దేశపూర్వకంగానే సభకు దూరంగా ఉన్నారు
- రూల్స్‌కు విరుద్ధంగా తాము కూడా సభకు రాకుండా అడ్డుకునే ప్రయత్నం జరిగిందన్నారు.
- మంత్రి శ్రీధర్ బాబు




హైదరాబాద్

మన చరిత్రకు దర్పణంగా తెలంగాణ తల్లిని రూపొందించామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణ అసెంబ్లీలో తెలంగాణ తల్లిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తల్లి రూపకల్పనపై అసెంబ్లీలో బీఆర్ఎస్ మాట్లాడుతుందని అనుకున్నామని.. ఉద్దేశపూర్వకంగానే సభకు దూరంగా ఉన్నారని మండిపడ్డారు. రూల్స్‌కు విరుద్ధంగా తాము కూడా సభకు రాకుండా అడ్డుకునే ప్రయత్నం జరిగిందన్నారు. ఈ ఒక్క రోజు రాజకీయాలు పక్కన పెట్టిన ఆవిష్కరణలో పాల్గొనాలని బీఆర్ఎస్ పార్టీ నేతలను మంత్రి శ్రీధర్ బాబు కోరారు.

బతుకమ్మ ఉంటే బాగుండేది: బీజేపీ ఎమ్మెల్యే

తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనలో అన్ని పార్టీలతో చర్చించి నిర్ణయం తీసుకుంటే బాగుండేదని బీజేపీ ఎమ్మెల్యే పాయల శంకర్ అభిప్రాయపడ్డారు. "తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ - మిగతా3లో



## ఈ సెషన్‌లోనే పార్లమెంట్ ముందుకు 'వన్ నేషన్.. వన్ ఎలక్షన్' బిల్లు

- ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని సర్కారు యోచన
- లోక్‌సభ ఎన్నికలతోపాటే వివిధ రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా ఒకే దఫా ఎన్నికలు నిర్వహించడం కోసం ఈ బిల్లును తీసుకొచ్చిన కేంద్రం
- ప్రభుత్వం నియమించిన కమిటీ ఈ బిల్లుకు సంబంధించి పలు సిఫారసులు చేసింది.

# వందే భారత్ స్లీపర్,,, రెడీ టూ స్టార్ట్



**చెన్నై :** వందేభారత్.. ఈ పేరు ఇప్పటికే భారతీయుల నోళ్లలో నానుతోంది. వేగంగా గమ్యస్థానాలకు ప్రయాణికులను చేర్చాలన్న లక్ష్యంతో రైల్వే వందేభారత్ రైళ్లను ప్రవేశపెట్టింది. ఇప్పటికే ఈ అత్యాధునిక రైళ్లు పట్టాలపై పరుగులు పెడుతున్నాయిఅత్యాధునిక సౌకర్యాలతో.. ప్రయాణికులను అత్యంత వేగంగా గమ్యస్థానాలకు చేర్చాలన్న లక్ష్యంతో మేకిన్ ఇండియాలో భాగంగా భారత ప్రభుత్వం వందే భారత్ రైళ్లను తయారు చేయించింది. మూడేళ్ల క్రితం ప్రారంభమైన ఈ రైళు ఇప్పటికే దేశమంతా పట్టాలపై పరుగులు పెడుతున్నాయి. అత్యాధునిక సౌకర్యాలు ఉండడంతో చార్జీ కాస్త ఎక్కువైనా ప్రయాణికులు ఇబ్బంది పడడం లేదు. దీంతో వందే భారత్ సక్సెస్ అయింది. ఈ నేపథ్యంలో ఇండియన్ రైల్వే కొత్తగా వందే భారత్ స్లీపర్‌ను పట్టాలెక్కించబోతోంది. ఇప్పటి వరరకు వందే భారత్ రైళ్లు చైర్‌కార్‌లు మాత్రమే ఉన్నాయి. ఈ నేపథ్యంలో వీటిని ఉదయం పూట నడుపుతున్నారు. అయితే స్లీపర్ సౌకర్యాలతో కూడిన రైళ్లను సిద్ధం చేస్తోంది. అందుకు అనుగుణంగా స్లీపర్ వెర్షన్‌ను అన్ని హంగులతో సిద్ధం చేస్తోంది. త్వరలో ట్రయల్ రన్ నిర్వహించి పట్టాలెక్కించ బోతున్నారు. ప్రయాణికులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న వందేభారత్ స్లీపర్ వెర్షన్ త్వరలో పట్టాలెక్కబోతు న్నాయి. ఇందుకు సంబంధించిన బోగీలు చెన్నై ఐసీఎఫ్ (ఇండిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ)లో తుది మెరుగులు దిద్దుకుంటుఆన్నాయి. ప్రయోగాత్మకంగా వీటిని ఇప్పటికే మీడియాకు ప్రదర్శించారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏకధాటిగా 1,200 కిలోమీటర్లు ప్రయాణించేందుకు అవసరమైన సౌకర్యలతో రూపొందించారు. ఇది గరిష్టంగా గంటకు 160 కిలోమీటర్ల వేగవంతో ప్రయాణిస్తుంది. ఇక బోగీల్లో అత్యధునిక సౌకర్యాలు కల్పించారు. మొబైల్ చార్జింగ్, మేగజైన్లు,. టేబుల్, ఇన్నపాటి లైట్, సామగ్రి కోసం విశాలమైన స్థలం, వేడినీరు, సీసీ కెమెరాలు, అత్యవసర సమయాల్లో డ్రైవర్‌తో మాట్లాడే సౌకర్యం, బయో వాక్యూమ్ టాయిలెట్‌లు ఏర్పాటు చేశారు. 2025, జనవరిలో వీటిని పట్టాలెక్కించేందుకు ఇండియన్ రైల్వే సన్నాహాలు చేస్తోంది. వందే భారత్ స్లీపర్ వెర్షన్ ట్రయల్ రన్ ఇప్పటికే ప్రారంభమైంది. నవంబర్ 15 నుంచి ట్రయల్‌రల్ చేస్తున్నారు. ట్రయల్స్ పూర్తి కాగానే జనవరి 15 నుంచి పట్టాలపై పరుగులు పెడుతుంది. ఇక వాణిజ్య రైళ్లను కూడా అందుబాటులోకి తెచ్చేందుకు భారత రైల్వే కసరత్తు చేస్తోంది. కేంద్రం అనుమతి ఇస్తే ఫిబ్రవరి నాటికి కమర్షియల్ రైళ్లను కూడా సిద్ధం చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

## ఎల్ఐసీ ఏజెంట్లుగా మహిళలు



**న్యూఢిల్లీ:** మహిళా సాధికారత దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరో కీలక పథకాన్ని అందుబాటులోకి తెచ్చారు. బీమా సఖి యోజన అనే పథకాన్ని హర్యానాలోని పానిపట్‌లో జరిగిన సోమవారంనాడు జరిగిన కార్యక్రమంలో ప్రధాని ప్రారంభించారు. దేశవ్యాప్తంగా లక్ష మందికి పైగా ఈ పథకం ద్వారా ఉపాధి లభించనుంది. 18 నుంచి 70 ఏళ్ల లోపు మహిళలు ఈ పథకం ద్వారా ఎల్ఐసీ ఏజెంట్లుగా ఉపాధి పొందుతారు. మహిళలలో అక్షరాస్యతా పెంపు, ఆర్థికంగా బలపడేందుకు ఈ పథకాన్ని ఉద్దేశించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలకు ఉపాది, ఉద్యోగావకాశాలు కల్పించడం, స్థిరమైన ఆదాయం ఉండేలా చూడటం పథకం ముఖ్యోద్దేశం. మహిళా ప్రగతికి అవరోధమైన సామాజిక ఇబ్బందులను తొలగించడం ప్రధానోద్దేశంగా ఈ పథకం రూపొందినట్టు ప్రధాని తన ప్రసంగంలో తెలిపారు "గతంలో కొన్ని పనులను మహిళలకు అప్పగించే విషయంలో ఆటంకాలు ఎదురయ్యేవి. మన ఆడకూతుళ్లకు అలాంటి అవరోధాలను తొలగించాలని బీజేపీ నిర్ణయించింది. ప్రతి రంగంలోనూ మహిళలు రాణించేలా చేసేందుకు కట్టుబడి ఉన్నాం. లింగ సమానత్వం, వివిధ రంగాల్లో మహిళా సాధికారతను మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు ఈ పథకాన్ని తీసుకువచ్చాం" అని చెప్పారు. డిసెంబర్ 9వ తేదీన ఈ పథకాన్ని ప్రారంభించడానికి ఒక ప్రత్యేకత కూడా ఉందని, భారతీయ గ్రంథాలు తొమ్మిదో సంఖ్యను అత్యంత శుభప్రదంగా భావిస్తాయని, 9వ సంఖ్య దుర్గామాత శక్తికి తార్కాణమని, సాధికారత, శక్తికి సంకేతమని చెప్పారు. డిసెంబర్ 9వ తేదీనాడే రాజ్యాంగ సభ తొలి సమావేశం జరిగిందని చెప్పారు.

**ఏక్ హై తో సేఫ్ హై**

?'ఏక్ హై తో సేఫ్ హై' నినాదాన్ని అక్కున చేర్చుకున్న హర్యానా రాష్ట్రాన్ని మోదీ అభినందించారు. ఐక్యత, భద్రత అనేవి యావద్దేశానికి స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. భగవద్గీతను ప్రబోధించిన కురక్షేత్రలో అంతర్జాతీయ గీతా మహోత్సవ్ జరుగుతున్న తరుణంలో మహిళా సాధికారతకు దోహత పడే ఎల్ఐసీ బీమా సఖి యోజన పథకం ప్రారంభం కావడం మరో విశేషమని చెప్పారు. ఎల్ఐసీ బీమా యోజన పథకం కింద కనీసం 10వ తరగతి చదివిన మహిళలలకు మూడేళ్ల శిక్షణ ఇస్తారు. అనంతరం ఎల్ఐసీ ఏజెంట్లుగా నియమిస్తారు. శిక్షణా కాలంలో స్టయిఫండ్, పాలసీ అమ్మకాల ఆధారంగా కమిషన్ ఇస్తారు.

## సిసోడియా సీటు మార్పు, 13 సిట్టింగ్‌లకు దక్కని చోటు



**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందుగానే కసరత్తు ప్రారంభించిన ఆమ్ ఆద్మీ పార్టీ 20 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను సోమవారంనాడు విడుదల చేసింది. మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా సీటును ఈసారి మార్పు చేసింది. ప్రతాప్‌గంజ్ ఎమ్మెల్యేగా ఉన్న సోసిడియా ఈసారి జంగ్‌పుర నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. ప్రతాప్‌గంజ్ నియోజకవర్గాన్ని ఇటీవలే పార్టీలో చేరిన విద్యావేత్త, పాపులర్ యూట్యూబర్ అవథ్ ఓఝాకు కేటాయించారు. పార్టీ అభ్యర్థుల రెండో జాబితాలో జితేందర్ సింగ్ షుంటి (షాదరా నుంచి), సురిందర్ పాల్ సింగ్ బిట్టు (తిమర్‌పూర్) పేర్లు చోటుచేసుకున్నాయి. బిట్టు ఇటీవలే బీజేపీ నుంచి ఆప్‌లో చేరారు. ఎస్‌కే బగ్గా కుమారుడు వికాస్ బగ్గాకు కృష్ణానగర్ నుంచి టిక్కెట్ లభించగా, ప్రహ్లాద్ సింగ్ సాహ్నీ కుమారుడు పునర్‌దీప్ సింగ్ సాహ్నీ నుంచి చౌంద్నీ చౌక్ టిక్కెట్ ఇచ్చారు. పటేల్ నగర్ నుంచి పర్వేష్ రతన్‌ను ఆప్ బరిలోకి దింపిది. పటేల్ నగర్ సిట్టింగ్ ఎమ్మెల్యే, ఢిల్లీ మాజీ మంత్రి రాజ్ కుమార్ ఆనంద్ ఇటీవల ఆప్‌ను వీడి బీజేపీలో చేరారు. గాంధీనగర్ నుంచి నవీన్ చౌదరి, రోహిణి నుంచి ప్రదీప్ మిట్టల్ పోటీలో ఉన్నారు. గత ఎన్నికల్లో ఓటమి చవిచూసిన దీపు చౌదరికి గాంధీనగర్ టిక్కెట్ లభించింది. రాఖి బిద్లాన్‌కు మదిపూర్, ప్రవీణ్ కుమార్‌కు జానక్‌పురి టిక్కెట్ లభించింది. 13 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు రెండో జాబితాలో చోటు దక్కలేదు. వారిలో శరద్ చౌహాన్, దిలీప్ పాండే, పవన్ శర్మ, ధర్మపాల్ లక్ర, ప్రహ్లాద్ సింగ్ సాహ్నీ, గిరీష్ సోని, రాజేష్ రిషి, భూపిందర్ సింగ్ జూన్, భావనా గౌర్, ప్రకాష్ జార్వాల్, రోహిత్ కుమార్ మెహ్రౌలియా, ఎస్‌కే బగ్గా, హాజి యూనుస్ ఉన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ 11 మంది అభ్యర్థులతో ఇటీవల తొలి జాబితాను విడుదల చేసింది. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి 2025 ఫిబ్రవరికి ముందే ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి.

**కేజ్రీవాల్‌కు సిసోడియా కృతజ్ఞతలు**

కాగా, తనపై నమ్మకం ఉంచి జంగ్‌పుర నియోజకవర్గం నుంచి పోటీచేసే బాధ్యత అప్పగించిన పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు సిసోడియా కృతజ్ఞతలు తెలిపారు. తనను తాను ఒక రాజకీయవేత్తగా కాకుండా ఒక టీచర్‌గానే భావిస్తుంటానని, ప్రతాప్ గంజ్ తనకు కేవలం అసెంబ్లీ నియోజకవర్గమే కాదని, ఢిల్లీలో విద్యా విప్లవానికి గుండెకాయ వంటిదని చెప్పారు. అవథ్ జోఝా పార్టీలోకి రావడం, ఎన్నికల్లో పోటీ చేయాలనే డిమాండ్ రావడంతో ఒక టీచర్‌కు ప్రతాప్‌గంజ్‌కు మించిన మంచి నియోజకవర్గం ఉండదని తాను భావించినట్టు ఆయన చెప్పారు.

## రష్యాతో 4 బిలియన్ల డాలర్ల డీల్.. లాంగ్ రేంజ్ రేడార్ సిస్టమ్ కొనుగోలు



న్యూఢిల్లీ: రష్యాతో భారీ రక్షణ ఒప్పందం కుదుర్చుకోనున్నది భారత ప్రభుత్వం. సుమారు 4 బిలియన్ల డాలర్ల ఖరీదైన ఆ ఒప్పందం తుది దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. లాంగ్ రేంజ్ వార్నింగ్ రేడార్ వ్యవస్థను రష్యా నుంచి భారత్ కొనుగోలు చేయనున్నది. ఆ ఒప్పందానికి చెందిన సంప్రదింపులు అడ్వాన్స్‌డ్ దశలో ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అల్మాజ్-ఆంటే కార్పొరేషన్ కంపెనీ వోరోనేజ్ రేడార్‌లను ఉత్పత్తి చేస్తున్నది. ఏరోస్పేస్ ఎక్విప్మెంట్, యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ మిస్సైల్ సిస్టమ్స్, రేడార్ల ఉత్పత్తిలో ఆ సంస్థ అగ్రస్థానంలో ఉన్నది. అయితే మిస్సైల్ బెదిరింపుల్ని గుర్తించి, ట్రాక్ చేసేందుకు సామర్థ్యాన్ని పెంచుకోవాలని భారత్ భావిస్తున్నది. ఈ నేపథ్యంలోనే సుదీర్ఘ దూరం నుంచి క్షిపణుల కదలికల్ని రేడార్లతో పసికట్టేందుకు ఈ కొనుగోలు చేపట్టనున్నారు. దాదాపు 8 వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న బాలిస్టిక్ క్షిపణులు, విమానాలను వోరోనేజ్ రేడార్ వ్యవస్థ గుర్తిస్తుందని అధికారులు అంటున్నారు. కొన్ని దేశాల వద్దే ఉన్న ఇలాంటి టెక్నాలజీని ఇప్పుడు భారత్ కూడా సొంతం చేసుకోనున్నట్లు రష్యా చెబుతోంది. ఇటీవల అల్మేజ్-ఆంటే బృందం భారత్‌లో పర్యటించింది. మేకిన్ ఇండియాలో భాగంగా సుమారు 60 శాతం రేడార్ వ్యవస్థను భారతీయ కంపెనీల ఉత్పత్తులతోనే నిర్మించనున్నారు. కర్నాటకలోని చిత్రదుర్గలో దీన్ని ఇన్‌స్టాల్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇక్కడ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ , ఏరోస్పేస్ సౌకర్యాలు ఉన్నాయి.

## ఆర్బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా నియమితులయ్యారు. ఇప్పటివరకు ఆర్బీఐ గవర్నర్ గా బాధ్యతలు నిర్వర్తించిన శక్తికాంత దాస్ స్థానాన్ని సంజయ్ మల్హోత్రా భర్తీ చేయనున్నారు. శక్తికాంత దాస్ ఆర్బీఐ గవర్నర్ గా 2018 డిసెంబరు 12న బాధ్యతలు చేపట్టారు. ఆయన మూడేళ్ల పదవీకాలం పూర్తయినప్పటికీ, మరికొన్నాళ్ల పాటు పదవీకాలం పొడిగించారు. పొడిగించిన పదవీకాలం రేపు డిసెంబరు 10తో ముగియనుంది. శక్తికాంత దాస్ స్థానంలో ఆర్బీఐ పగ్గాలు అందుకోబోతున్న సంజయ్ మల్హోత్రా పదవీకాలం బుధవారం ప్రారంభం కానుంది. ఆయన ఈ పదవిలో మూడేళ్ల పాటు కొనసాగుతారు. కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఈ మేరకు ఆమోద ముద్ర వేసింది. సంజయ్ మల్హోత్రా రిజర్వ్ బ్యాంకుకు 26వ గవర్నర్ గా సేవలు అందించనున్నారు. సంజయ్ మల్హోత్రా ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా ఉన్నారు. ఆయన 1990 బ్యాచ్ రాజస్థాన్ క్యాడర్ ఐఏఎస్ అధికారి. ఆయన ఐఐటీ కాన్పూర్ నుంచి కంప్యూటర్ సైన్స్ లో ఇంజినీరింగ్ పట్టా పుచ్చుకున్నారు. అమెరికాలోని ప్రఖ్యాత ప్రిన్స్ టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీ సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ అందుకున్నారు. సివిల్స్ రాసి ఐఏఎస్ అయిన సంజయ్ మల్హోత్రా... తన 33 ఏళ్ల కెరీర్ లో విద్యుత్, ఆర్థిక, పన్నులు, సమాచార సాంకేతికత, గనుల శాఖలో విధులు నిర్వరించారు.

## పెద్దల సభకు ఏపీ, హర్యానా, ఒడిశా అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ




**న్యూఢిల్లీ:** రాజ్యసభకు జరిగే ఉప ఎన్నికల్లో మూడు రాష్ట్రాల నుంచి పోటీ చేసే తమ అభ్యర్థుల పేర్లను భారతీయ జనతా పార్టీ సోమవారంనాడు ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, హర్యానా నుంచి వీరు పోటీ చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి బీజేపీ అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్య, ఒడిశా నుంచి సుజీత్ కుమార్, హర్యానా నుంచి రేఖా శర్మ పోటీ చేస్తున్నారు.

**రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్**

షెడ్యూల్ ప్రకారం రాజ్యసభకు ఉప ఎన్నికలు డిసెంబర్ 20న నిర్వహిస్తారు. అదేరోజు ఫలితాలను ప్రకటిస్తారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమబెంగాల్, హర్యానా నుంచి ఆరుగురు సభ్యులను రాజ్యసభకు ఎంపిక చేయాల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్ నుంచి 3 సీట్లు, ఒడిశా, పశ్చిమబెంగాల్, హర్యానా నుంచి ఒక్కో సీటు ఖాళీగా ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్: ఆంధ్రప్రదేశ్ నుంచి ముగ్గురు ఎంపీలను రాజ్యసభకు పంపాల్సి ఉంది. జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్‌సీపీకి చెందిన ఎంపీలు వెంకటరమణ రావు మోపిదేవి, బీద మస్తాన్ రావు యాదవ్, రాగ్య కృష్ణయ్య రాజ్యసభకు రాజీనామా చేయడంతో ఆ మూడు స్థానాలకు ఎన్నిక అనివార్యమైంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు టీడీపీ ఈ మూడు సీట్లు గెలుచుకోవడం ఖాయమనే చెప్పాలి.

**ఒడిశా:** నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బిజు జనతా దళ్ (బీజేడీ) ఎంపీ సుజీత్ కుమార్ రాజ్యసభకు రాజీనామా చేశారు. బీజేపీ ఈ సీటును గెలుచుకునే అవకాశం ఉంది.

పశ్చిమబెంగాల్: అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన జవహర్ సర్కార్ రాజ్యసభ పదవికి రాజీనామా చేశారు. ఉపఎన్నికల్లో ఈ సీటును టీఎంసీ సునాయాసంగా గెలుచుకోనుంది.

హర్యానా: అధికార బీజేపీకి చెందిన కృష్ణలాల్ పన్వర్ రాజ్యసభ సీటుకు రాజీనామా చేశారు. ఈ సీటను బీజేపీ తిరిగి నిలబెట్టుకోనుంది. హర్యానాలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు రాజ్యసభ సీటుకు పన్వర్ రాజీనామా చేసారు. ప్రస్తుతం ఆయన నయబ్ సింగ్ షైని మంత్రివర్గంలో అభివృద్ధి, పంచాయతీరాజ్, గనులు, భూగర్భ శాఖ మంత్రిగా ఉన్నారు.

## ఈ సెషన్‌లోనే పార్లమెంట్ ముందుకు 'వన్ నేషన్.. వన్ ఎలక్షన్' బిల్లు



'వన్ నేషన్.. వన్ ఎలక్షన్' బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలను వేగవంతం చేసింది. ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని సర్కారు యోచిస్తోంది. ఒకవేళ అది సాధ్యం కాకపోతే వచ్చే పార్లమెంట్ సెషన్‌లో బిల్లును కచ్చితంగా ఉభయసభల ముందుకు తీసుకురావాలని భావిస్తోంది. లోక్‌సభ ఎన్నికలతోపాటే వివిధ రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా ఒకే దఫా ఎన్నికలు నిర్వహించడం కోసం కేంద్రం ఈ బిల్లును తీసుకొచ్చింది. భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ప్రభుత్వం నియమించిన కమిటీ ఈ బిల్లుకు సంబంధించి పలు సిఫారసులు చేసింది. అనంతరం బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఇక బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందడమే తరువాయిగా ఉంది. ఈ బిల్లుకు పార్లమెంట్ ఆమోదముద్ర పడితే వివిధ రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు జరగనున్నాయి. పార్లమెంట్లో ప్రవేశపెట్టడానికి ముందు బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పంపాలని ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. జేపీసీ అన్ని పార్టీల ప్రతినిధులతో ఈ బిల్లుపై చర్చించి అందరి అంగీకారాన్ని తీసుకోనుంది. అంతేగాక అన్ని రాష్ట్రాల అసెంబ్లీల స్పీకర్‌ల నుంచి ప్రభుత్వం ఈ బిల్లుపై అభిప్రాయాలు కోరింది. మేథావులు, నిపుణులు, పౌర సమాజ సభ్యులు తదితరులను కూడా ఈ బిల్లుపై చర్చలో భాగస్వాములను చేయనున్నట్లు కేంద్రం తెలిపింది. ఆ తర్వాత సాధారణ ప్రజానీకం నుంచి కూడా ఈ బిల్లుపై అభిప్రాయాలను కోరనున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి.

## జగ్‌దీప్ ధన్‌ఖడ్‌పై 'ఇండియా' కూటమి అవిశ్వాస తీర్మానం



**న్యూఢిల్లీ:** రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు ఎగువసభలోని 'ఇండియా' కూటమి నేతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ తీర్మానంపై ఇంతవరకూ 50 మంది ఎంపీలు సంతకాలు చేసినట్టు కూడా చెబుతున్నారు. రాజ్యసభలో తీర్మానం ప్రవేశపెట్టేం దుకు కూటమి భాగస్వామ్య పార్టీలన్నీ ఏకాభిప్రాయంతో ఉన్నాయని తెలుస్తోంది. "అవిశ్వాస తీర్మానానికి సంబంధిం చిన ముసాయిదా (డ్రాఫ్ట్) సిద్ధమైంది. 50 మంది ఎంపీలు కూడా సంతకాలు చేశారు. దీనిపై చర్చలు సైతం జరుగుతున్నాయి" అని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

**విపక్ష నేతల అభియోగం**

రాజ్యసభలో మాట్లాడేందుకు తమకు సమయం కేటాయించే విషయంలో జగ్‌దీప్ ధన్‌ఖడ్ వివక్ష చూపుతున్నారని, తాము మాట్లాడుతుంటే అడుగడుగునా అడ్డుకుంటున్నారని విపక్ష నేతల అభియోగంగా ఉంది. కేవలం అధికార పక్షం (ట్రెంజరీ బెంచ్) మాట్లాడేందుకే అవకాశం ఇచ్చి, విపక్ష నేతలకు ఏమాత్రం సమయం ఇవ్వక పోవడమే కాకుండా వారికి క్లాస్ తీసుకుంటారని ఆరోపిస్తున్నారు.

# మా తడఖా చూపిస్తాం..

**హైదరాబాద్ :** తమ పట్ల అసభ్యంగా ప్రవర్తించి, నోరు పారేసుకున్న సుల్తాన్ బజార్ ఏసీపీ శంకర్, సీఐ శ్రీనివాసాచారి తమకు క్షమాపణలు చెప్పాల్సిందేనని ఆశా వర్కర్లు డిమాండ్ చేశారు. పోలీసులు తమకు క్షమాపణలు చెప్పకపోతే పరిస్థితి వేరేలా ఉంటదని ఆశా వర్కర్లు హెచ్చరించారు.

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తమకు రూ. 18 వేలు ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని కోఠిలోని డీఎంఈ కార్యాలయం వద్ద తాము శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే, పోలీసులు దాడులకు పాల్పడ్డారని ఆశా వర్కర్లు వాపోయారు. సొమ్మసిల్లి పడిపోయిన ఇద్దరు ఆశా వర్కర్లు ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. ఆశా వర్కర్ స్పృహ తప్పి పడిపోయింది అని చెప్పినా వినకుండా పోలీసులు లాగి పడేశారని కన్నీరు పెట్టుకున్నారు.

ఆశా వర్కర్ కళ్లు తిరిగి పడిపోయినా కూడా పోలీస్ వాళ్లు



పట్టించుకోకుండా, దౌర్జన్యంగా వ్యానులో ఎత్తేశారని పేర్కొన్నారు. ఆశా వర్కర్ సృహా తప్పిపోయిందని చెప్పినా కూడా పట్టించుకోకుండా, గంట సేపు ఆసుపత్రికి తీసుకెళ్ళకుండా సిటీలో తిప్పారు. ఇంకో ఆశా వర్కర్ కూడా తనకు ఒంట్లో బాలేదని చెప్పినా కూడా పోలీసులు మాట వినలేదు. వ్యానులో కుక్కల్లా తిప్పారు కానీ ప్రాణాపాయ స్థితిలో ఉన్నా పోలీసులు ఆసుపత్రికి తీసుకెళ్ళలేద. మా ఆశా వర్కర్‌కు ఏమైనా అయితే పరిస్థితి చాలా తీవ్రంగా ఉంటుంది. ఎస్ఐ శ్రీనివాస్ చారి మా ఆశా వర్కర్‌ను లంలి దానా అని తిట్టాడు. మహిళల పట్ల పోలీసులు ప్రవర్తించే తీరు ఇదేనా అని ఆశా వర్కర్లు నిలదీశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నామని ఆశా వర్కర్లు స్పష్టం చేశారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆశా వర్కర్లు దుమ్మెత్తి పోశారు. మమ్మల్ని ఎంత ఇబ్బందులకు గురి చేశాడో అంతకంత అనుభవిస్తాడంటూ ఆశ వర్కర్ల వార్నింగ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి పోలీస్ వాళ్లతో మమ్మల్ని కొట్టించి, మమ్మల్ని రోడ్డుపైకి లాగించాడు. రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి. లేదంటే ఆశాల తడాఖా ఏంటో చూపిస్తాం అని రేవంత్ రెడ్డిని ఆశా వర్కర్లు హెచ్చరించారు.

# 4 కోట్ల ప్రజల భావోద్వేగం

-మొదటిపేజీ తరువాయి

భావోద్వేగం అని రేవంత్ అన్నారు. తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి, చారిత్రక నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని విగ్రహానికి రూపకల్పన చేశామని తెలిపారు. చాకలి ఐలమ్మ, సమ్మక్క, సారలమ్మల స్ఫూర్తితో విగ్రహాన్ని రూపొందించామని చెప్పారు.


ప్రశాంత వదనంతో, సంప్రదాయ కట్టుబొట్టుతో విగ్రహాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. గుండుపూసలు, ముక్కుపుడక, ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో విగ్రహాన్ని తయారు చేశామని చెప్పారు. వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్నలు తల్లి చేతిలో కనిపించేలా చేశామని చెప్పారు. పీఠంలోని నీలి రంగు... గోదావరి, కృష్ణమ్మల గుర్తులని అన్నారు. చరిత్ర ఉన్నంత వరకు తెలంగాణ తల్లి నిలిచిపోవాలని ఆకాంక్షించారు.

**ఇప్పటికీ అధికారికంగా గుర్తింపు లేదు...**

అసెంబ్లీలో తెలంగాణ తల్లిపై చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంపై అసెంబ్లీ వేదికగా సీఎం ప్రకటన చేశారు."సంస్కృతికి ప్రతిరూపమే తెలంగాణ తల్లి. 4కోట్ల ప్రజలను ఏకం చేసి నడిపించిన తల్లి తెలంగాణ తల్లి. అలాంటి తల్లి రూపాలు ఇప్పటికే జన బాహుళ్యంలో ఉన్నాయి. వాటికి ఇప్పటికీ అధికారికంగా గుర్తింపు లేదు. మన సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టి పడేలా తెలంగాణ తల్లిని రూపొందించాం. చరిత్రకు దర్పంగా పీఠాన్ని రూపొందించాం. తెలంగాణ తల్లిని ఈ రోజు సచివాలయంలో ఆవిష్కరిస్తున్నాం" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**నా తెలంగాణ.. కోటి రత్నాల వీణ**

"డిసెంబర్ 9 తెలంగాణ ప్రజల పర్వదినం. 2009 డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన వచ్చింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షను ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ నెరవేర్చారు. ప్రజలు తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారు. నా తెలంగాణ.. కోటి రత్నాల వీణ అన్న దాశరథి మాటలు నిత్యసత్యం. భూ ప్రపంచంలో ఏ జాతికైనా గుర్తింపు.. ఆ జాతి అస్తిత్వమే. అస్తిత్వానికి మూలం సంస్కృతి. సంస్కృతికి



ప్రతిరూపమే తెలంగాణ తల్లి. స్వరాష్ట్ర పోరాట ప్రస్థానంలో సకల జనులను ఐక్యం చేసింది తెలంగాణ తల్లి. జాతి భావనకు జీవం పోసింది తెలంగాణ తల్లి. నిరంతరం చైతన్యపరిచి లక్ష్యసాధనవైపు నడిపింది తెలంగాణ తల్లి" అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

**తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు**

"తెలంగాణ సమాజం ఆరు దశాబ్దాలు పోరాటం చేసింది. ఓయూ, కేయూ కీలక భూమిక పోషించాయి. సామాజిక బాధ్యతతో విద్యార్థులు ఉద్యమ బాట పట్టారు. శ్రీకాంతాచారి వంటి చాలా మంది విద్యార్థులు అమరులయ్యారు. ఉద్యమాన్ని గౌరవించి డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసింది. తెలంగాణ రాష్ట్ర గీతం, విగ్రహం విషయంలో అధికారిక నిర్ణయం తీసుకోలేదు. సంస్కృతికి ప్రతిరూపమే తల్లి. 4కోట్ల ప్రజలను ఏకం చేసి నడిపించిన తల్లి తెలంగాణ తల్లి. అలాంటి తల్లి రూపాలు ఇప్పటికే జన బాహుళ్యంలో ఉన్నాయి. వాటికి ఇప్పటికీ అధికారికంగా గుర్తింపు లేదు. మన సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టి పడేలా తెలంగాణ తల్లిని రూపొందించాం. చరిత్రకు దర్పంగా పీఠాన్ని రూపొందించాం. తెలంగాణ తల్లిని ఈ రోజు సచివాలయంలో ఆవిష్కరిస్తున్నాం. ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం" అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

**రాజకీయాలు పక్కన పెడదాం**

"తెలంగాణ ప్రతిరూపమే అధికారికంగా లేదు. అందరితో చర్చించి తెలంగాణ తల్లి రూపంపై నిర్ణయం తీసుకున్నాం. దేవతలా ఉండాలా లేక మన ఇంట్లో తల్లిలా ఉండాలా అనే చర్చ జరిగింది. తల్లి ప్రతి రూపమే పెట్టుకోవాలనే అభిప్రాయం వచ్చింది. అందుకే ఈ రోజు బహుజన తల్లిని ఆవిష్కరిస్తున్నాం. కొందరికి ఇది నచ్చలేదు. ఒక కుటంబం, ఒక వ్యక్తి తెలంగాణ అనే భావన మంచిది కాదు. ఈ ఒక్క రోజు రాజకీయాలు పక్కన పెడదాం. రేపటి నుంచి రాజకీయ అంశాలు ప్రస్తావిద్దాం. అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

# కనిపించని...నామా నాగేశ్వరరావు...

**ఖేల్ ఖతం.. దుకాణం బంద్.**

**ఖమ్మం :** ఆ జిల్లాను చూస్తుంటే.. ప్రతిపక్షనేతలు అస్త్ర సన్యాసం చేశారా అన్నట్లుగా పరిస్థితి మారిందట. గత ప్రభుత్వం హయాంలో ఓ వెలుగు వెలిగిన నేతలంతా.. ప్రస్తుతం సైలెంట్ మోడ్‌లో వెళ్లిపోవటంతో.. పార్టీ శ్రేణులు అయోమయంలో పడ్డారట. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో కారు పార్టీ నేతలు మౌనం.. దేనికి సంకేతమేనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ మాట ఃఖీ నేతలకు అచ్చుగుద్దినట్లు సరిపోతుందంటే అతిశయోక్తి కాదేమో. గులాబీ అధినేత కేసీఆర్ సహా చాలా మంది నేతలూ ఎన్నికల ఫలితాలు తర్వాత జనంలోకి రావటం లేదట. చాలాకాలంగా కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితం కాగా.. ఇతరకీలక నేతలూ.. నియోజకవర్గాల్లో ఉండని పరిస్థితి నెలకొంది. నమ్ముకున్న నేతలు తమను దూరం పెడుతున్నారంటూ గులాబీ శ్రేణులు, కార్యకర్తలూ ఆందోళనలో ఉన్నట్లు టాక్ నడుస్తోంది. ఒకరిద్దరు ఃఖీ మాజీలు.. అప్పుడప్పుడు నియోజకవర్గాలకు వస్తున్నా.. తూతూమంత్రంగా వచ్చి వెళ్లిపోతున్నారనే వాదనలు ఉన్నాయి. ఆ విషయాన్ని సొంత పార్టీ నేతలే చర్చించుకుంటున్నారట. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పరిస్థితి అయితే మరీ దారుణం అంటున్నారు రాజకీయ నిపుణులు. పదేళ్లపాటు అధికారంలో ఉండగా ఓ వెలుగు వెలిగిన ప్రజాప్రతినిధులు.. అధికారం చేజారాక.. జిల్లా వైపు కనీసం చూడటం లేదని టాక్ నడుస్తోంది. మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు అయితే.. అసలు సొంత నియోజకవర్గంలో తిరిగిన సందర్భాలు లేవనేది స్థానికులు వాదనగా తెలుస్తోంది. తాము గెలిపించి ఆయన్ను పార్లమెంటుకు పంపించామని.. గెలుపు ఓటములు సహజం అని తెలిసినా.. నామా నాగేశ్వరరావు తమకు అందుబాటులో లేరంటూ కొందరు గులాబీబాస్‌కు కంప్లైంట్ చేసే పరిస్థితి వచ్చిందట. నామా నాగేశ్వరరావు పదవిలో ఉన్నా? లేకున్నా జిల్లాలో కనిపించేది తక్కువేనని ఖమ్మం వాసులే చర్చించుకుంటున్నారట. పార్టీ సముచిత స్థానం కల్పించినా.. జిల్లా ప్రజలను సమస్యలు పక్కన పెట్టి.. సొంత ప్రయోజనాలే లక్ష్యంగా ఆయన పనిచేస్తుంటారని.. సొంత పార్టీ నేతలే చర్చించుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసి.. ఆరు నెలలు కావొస్తున్నా.. పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో నామా పర్యటించిన దాఖలాలు లేవట. ఎప్పుడో ఒకసారి కొత్తగూడెం నియోజకవర్గంలో ఆయన పర్యటించారు తప్ప.. తమను పట్టించుకోవటం లేదనేది ఓటర్ల మాటగా తెలుస్తోంది. విపక్షంలో ఉన్నా.. తమ సమస్యలపై వినిపించాల్సిన వ్యక్తి.. కనీసం కంటికి కనిపించటం లేదనే వార్తలు గుప్పుమంటున్నాయిఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాల్లోని సమస్యలపై నాడు గళమెత్తిన నేత.. ఇప్పుడు ఎందుకు సైలెంట్ అయ్యారన్నది కార్యకర్తల ప్రశ్నగా తెలుస్తోంది. కనీసం పార్టీ కార్యక్రమాలకు హాజరుకాలేనంత బిజీగా మారిపోయారా లేక మొహం చెల్లక సొంత ఇలాఖాలో ఉండలేకపోతున్నారా అనే చర్చ సాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి కార్యక్రమాల్లో దూసుకుపోవటంతో పాటు గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై దృష్టి సారించింది. దీంతో నామా తనకు అవినీతి మరక అంటుకుంటుందనే భయంతోనే జిల్లాలో అడుగుపెట్టడం లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎలాంటి తప్పూ చేయనప్పుడు ఆయన ఎందుకు భయపడుతున్నారనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఎప్పుడు ఏ కేసు తనపై నమోదవుతుందనే భావనలోనే నామా తమకు దూరం అయ్యారని సొంత పార్టీలోని కొందరు చర్చించుకుంటున్నారట. మరోవైపు.. నామా నాగేశ్వరరావు కూడా పార్టీ మారతారనే వార్తలూ గుప్పుమంటున్నాయి. దీనికోసం అనుచరులతో మాజీ ఎంపీ చర్చలు జరిపినట్లు సమాచారం. మూడుసార్లు ఎంపీగా గెలిపొందినా.. నామా నాగేశ్వరరావు సొంత క్యాడర్‌ను కానీ.. అనుచరగణాన్ని గానీ సమకూర్చుకోలేకపోయారనే అపవాదు మూటగట్టుకున్నారు. అధికారం ఉన్నప్పుడే అడపాదడపా పర్యటనలు మినహా చేసిన అభివృద్ధి లేదనేది మరికొందరి మాటగా తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. గతంలో ఎమ్మెల్యేలకు తెలియకుండా నియోజకవర్గాల్లో తిరగవద్దని మాజీ సీఎం కేసీఆర్.. ఆనాడు ఆదేశించారట. కాబట్టి దీనికి లోబడే నామా ప్రవర్తిస్తున్నారనే వాదనలూ తెరపైకి వస్తున్నాయి. అంతకుముందు టీడీపీలో ఉన్న సమయంలో కానీ.. తర్వాత బీఆర్ఎస్ గూటికి చేరినప్పుడు కానీ.. నామాకు.. నా అనే వాళ్లు లేరనేది కార్యకర్తల్లో సాగుతున్న చర్చ. తనకంటూ ప్రత్యేక సైన్యాన్ని సమకూర్చుకోవటంలో ఆయన విఫలం అయ్యారనే పొలిటికల్ వర్గాల్లోనూ టాక్ నడుస్తోంది. ఈ ఘటనలు పరిశీలిస్తే.. నామా సొంత జిల్లాలో పర్యటిస్తే పట్టుమని పదిమంది కూడా రారని కాంగ్రెస్ ఆరోపణలకు మరింత బలం చేకూరినట్లు అవుతోందని పొలిటికల్ వర్గాల్లో టాక్. గత ఎన్నికల్లో గులాబీపార్టీ జిల్లాలో భారీగా ఓటమి చెందడానికి నామా నాగేశ్వరరావు ఒంటెద్దు పోకడలు కూడా కారణమనే వార్తలు గుప్పుమంటున్నాయి. అధికారంలో ఉండగా.. తమను పట్టించుకోని మాజీఎంపీకి వ్యతిరేకంగా.. ఓ వర్గం నేతలు పనిచేశారనే వాదనలూ ఉన్నాయి. కారు పార్టీ జెండాను కష్టపడి మోసిన తమకు.. నామా ఎప్పుడూ సహకరించలేదనే కొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట. జనంలోంచి వస్తున్న వార్తలతో మాజీ ఎంపీ మరింత సతమతం అవుతున్నట్లు సమాచారం. ఎన్నికల సమయంలో సామాజిక, ఆర్థికబలాన్ని ముందుకు తెస్తూ.. వాటినే ఆయన నమ్ముకున్నారు తప్ప.. ప్రత్యేక బలం లేదనేది కాంగ్రెస్ ఆరోపణ. మరోవైపు.. జిల్లాలోని గులాబీ నేతల మధ్య ఉన్న గ్రూపు రాజకీయాలు నామాకు కలిసిరావటం లేదనే వార్తలు చక్కెర్లు కొడుతున్నాయి. గతంలో ఎంపీగా గెలిచినా ఓ మాజీమంత్రి అనుమతి లేకుండా నామా పర్యటనలు చేసిన దాఖలాలు లేవనేది ఇతరపార్టీల ఆరోపణగా తెలుస్తోంది. అప్పట్లోనే నామా నాగేశ్వరరావు.. ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారని.. గులాబీ బాస్ కూడా ఆ విషయంలో ఏమీ చేయలేదనే వాదనలు ఉన్నాయి. మాజీమంత్రి పువ్వాడ అజయ్, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధు మధ్య ఉన్న విభేదాలే.. నామా ఓటమికి కారణమనే వాదనలూ ఉన్నాయి. దీనివల్లే ఆనాడు కేసీఆర్.. నామాకు కొన్ని షరతులు విధించినట్లు తెలుస్తోంది. త్వరలో స్థానిక సంస్థలు జరగనున్న

## చరిత్రకు దర్పణంగా తెలంగాణ తల్లి

-మొదటిపేజీ తరువాయి

ఉంటే బాగుండేదని నా అభిప్రాయం" అననారు. అన్ని మారుస్తున్నారని.. అలాగే 317జీవోను కూడా మార్చాలని కోరారు. తెలంగాణ ఉద్యోగులకు న్యాయం చేయాలన్నారు. తెలంగాణను గత ప్రభుత్వం చిన్నా భిన్నం చేసిందని ఎమ్మెల్యే పాయల శంకర్ విమర్శలు గుప్పించారు.

**రాజకీయాలకు తావివ్వొద్దు: పోచారం**

"మేము కూడా తెలంగాణ పోరాటంలో ఉన్నాం. అందరూ హుందాగా ఉండాలి. తెలంగాణ తల్లి రూపకల్పన అభినందనీయం" అని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. రాజకీయాలకు తావివ్వొద్దన్నారు. పార్టీలకు అతీతంగా అందరూ తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణలో పాల్గొనాలని కోరారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనను ఆహ్వానిస్తున్నట్లు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

**సీఎం కీలక ప్రకటన..**

అంతకు ముందు.. అసెంబ్లీలో తెలంగాణ తల్లిపై చర్చకు ప్రతిపాదన చేసిన సీఎం రేవంత్.. తెలంగాణ తల్లి విగ్రహంపై కీలక ప్రకటన చేశారు. సంస్కృతికి ప్రతిరూపమే తల్లి అని.. 4 కోట్ల ప్రజలను ఏకం చేసి నడిపించిన తల్లి తెలంగాణ తల్లి అని అన్నారు. అలాంటి తల్లి రూపాలు ఇప్పటికే జన బాహుళ్యంలో ఉన్నాయన్నారు. వాటికి ఇప్పటికీ అధికారికంగా గుర్తింపు లేదని తెలిపారు. మన సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టి పడేలా తెలంగాణ తల్లిని రూపొందించామని చెప్పుకొచ్చారు. చరిత్రకు దర్పంగా పీఠాన్ని రూపొందించామన్నారు. తెలంగాణ తల్లిని ఈ రోజు సచివాలయంలో ఆవిష్కరిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రతి ఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తామని సీఎం రేవంత్ ప్రకటించారు.

**కోదండరాం ఏమన్నారంటే..**

కాగా.. అసెంబ్లీ ఆవరణలో ఎమ్మెల్సీ కోదండరాం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి విగ్రహంపై ఇంకా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమంలో తెలంగాణ తల్లి విగ్రహం చారి అనే వ్యక్తి తయారు చేశారన్నారు. ఉద్యమ తెలంగాణ తల్లి – ఇప్పుడు ప్రభుత్వం పెడుతున్న తెలంగాణ తల్లి ఒకేలా ఉన్నాయన్నారు. కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహం ఆయన సొంత నిర్ణయమని తెలిపారు. గతంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా ప్రకటించలేదన్నారు. ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహంపై అన్ని వర్గాల ప్రజల మధ్య చర్చ జరిగిందన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు వాస్తవం కాదని... ట్రోల్ చేసే వాళ్లకు చరిత్ర తెలియదన్నారు. తెలంగాణ తల్లి బొమ్మపై ఒక్కొక్కరు ఒక్కో అభిప్రాయం చెపుతారన్నారు. మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో కొంత మంది బతుకమ్మ ఆడరన్నారు. బతుకమ్మ ఉండాలా వద్దా అనే అంశాలపై చర్చ జరుగుతోందని కోదండరాం తెలిపారు.

## రాష్ట్రాన్ని సంక్షేమం వైపు నడిపిస్తున్నాం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 20 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. వేదమంత్రాల సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గేయ రచయిత అందెశ్రీని సీఎం సన్మానించారు. గుండుపూసలు, హారం, ముక్కుపుడక, ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క–సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారు. వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్న కంకులు తెలంగాణ తల్లి చేతిలో పొందుపరిచారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. సచివాలయం, ట్యాంక్ బండ్ పరిసరాలు జనసముద్రంగా మారాయి.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తాము 'టీఎస్'ను 'టీజీ'గా మార్చామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈరోజు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి ఎన్నో ఏళ్ళు అవహేళనకు గురైందన్నారు. ఉద్యమం ఉవ్వెత్తున ఉన్న రోజుల్లో అందరూ 'టీజీ' అని రాసుకున్నారని గుర్తు చేశారు. కానీ గత ప్రభుత్వం 'టీఎస్' అని తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిందన్నారు.

తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతిచోట 'జయ జయహే తెలంగాణ' వినిపించేదని, కానీ రాష్ట్రం వచ్చాక ఆ గేయానికి గౌరవం దక్కలేదని విమర్శించారు. అందుకే తాము ఈ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించామన్నారు. తెలంగాణ పదేళ్ల పాటు వివక్షకు గురైందన్నారు. ఎందరో కవులు, కళాకారులు ఉద్యమానికి ఊపిరిలూదారని, వారిని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని తాము సంక్షేమం వైపు నడిపిస్తున్నామన్నారు.

**డిసెంబర్ 9కి ప్రత్యేకత ఉంది: భట్టివిక్రమార్క**

తెలంగాణ ఇస్తున్నట్లు కేంద్రం నుంచి తొలి ప్రకటన వచ్చింది డిసెంబర్ 9వ తేదీనే అని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్నట్లు చెప్పారు. కానీ తెలంగాణ వచ్చాక గత పదేళ్లు ఆంక్షలు నెరవేరలేదన్నారు. తొమ్మిదిన్నరేళ్లు ప్రజలు నిర్బంధాల మధ్య గడిపారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక హామీలను ఒక్కటొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు.

## ఏడాదిలో ఏం చేయకపోయినా సంబురాలా..



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ సర్కారు ప్రజాపాలనోత్సవాలు జరుపుకోవడాన్ని ఆమె ఎద్దేవా చేశారు. ఏడాది కాలంగా ప్రజల కోసం ఏం చేయకపోయినా కాంగ్రెస్ పాలకులు సంబురాలు చేసుకోవడాన్ని తాను ప్రశంసిస్తున్నానని వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇవ్వగలిగినన్ని హామీలు ఇచ్చిందని, వారి హామీలను నమ్మి ప్రజలు అధికారం కట్టబెడితే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా మరే ఒక్క హామీని కూడా ప్రభుత్వం నిలబెట్టుకోలేదని కవిత విమర్శించారు. ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఆ బస్సుల సంఖ్యను సర్కారు పూర్తిగా తగ్గించిందని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూనే మరోవైపు బస్సులు సరిపడా లేకుండా చేయడం ఒక రకంగా రాష్ట్ర మహిళలను అవమానించడమే అవుతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఏం చేయకపోయినా సర్కారు సంబురాలు చేసుకుంటుండటం చాలా విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలు పట్టించుకోకుండా నేతలు సంబురాలు చేసుకోవడం కాదని, ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజలతో కలిసి సంబురాలు చేసుకోవాలని ఆమె సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి నూతన విగ్రహాన్ని ఆవిష్కరించడంపై కూడా కవిత స్పందించారు. తెలంగాణ తల్లి గడిచిన 70 ఏళ్లుగా మనతో ఉన్నదని, కానీ మన సెంటిమెంట్లతో ఆడుకునే ప్రభుత్వాన్ని గతంలో ఎప్పుడూ చూడలేదని కవిత వ్యాఖ్యానించారు. కేవలం సోనియాగాంధీ పుట్టినరోజు కారణంతో, సోనియా దగ్గర పేరు సంపాదించాలనే స్వార్థంతో సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ తెలంగాణ తల్లి నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారని విమర్శించారు. ఈ చర్యను తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని అన్నారు.

## సంపాదకీయం

# ఓ నియంత అనాలోచిత చర్య!

'డిజిటల్ టెక్నాలజీ, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ఆధారంగా ప్రబలుతున్న తప్పుడు సమాచారం వ్యక్తిగత స్వేచ్ఛకు, మానవ హక్కులకు, ప్రజాస్వామ్యానికి పెను విఘాతంగా మారుతోంది. వాటిని అరికట్టవలసిన బాధ్యత ప్రజాస్వామిక దేశాలపై ఉంది' ఈ మాటలన్నది మరెవరో కాదు, ఊహించని విధంగా దేశంలో ఎమర్జెన్సీ మార్షల్ లా విధించి ప్రజాస్వామిక హక్కులను హరించిన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్. మొన్న మార్చిలో సియోల్‌లో ప్రజాస్వామిక సదస్సును నిర్వహించి, దేశదేశాల ప్రతినిధుల ఎదుట ప్రజాస్వామ్యం గొప్పదనం గురించి నొక్కి వక్కాణించిన ఈ మహానేత.. విపక్ష పార్టీలు పొరుగున ఉన్న ఉత్తర కొరియాతో చేతులు కలిపి, తన ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు కుట్ర పన్నుతున్నాయనే అభియోగంతో ఉన్నట్టుండి దేశంలో అత్యయిక స్థితిని విధించి, కొరియన్లనే కాదు, ప్రపంచ దేశాలను సైతం నివ్వెరపోయేలా చేశారు. యూన్ తీసుకున్న ఈ ఏకపక్ష, ఆకస్మిక నిర్ణయం సొంత పార్టీ అయిన పీపుల్ పవర్ పార్టీ నేతలనే విస్మయానికి గురి చేసిందంటే అతిశయోక్తి కాదు. ఈ దుందుడుకు, అనాలోచిత చర్య ద్వారా యూన్ తన గొయ్యి తానే తవ్వుకున్నారు. మార్షల్ లా విధించిన మరుక్షణమే చట్టసభలకు చెందిన అధికార, విపక్ష సభ్యులు అప్రమత్తమయ్యారు. అప్పటికే వీధుల్లో తిరుగాడుతున్న యుద్ధ ట్యాంకుల్ని, తుపాకులు చేతబట్టి పహారా కాస్తున్న సైనికులను తప్పించుకుని, జాతీయ అసెంబ్లీ గోడలు దూకి లోపలకు ప్రవేశించి, యూన్ పై అభిశంసన తీర్మానాన్ని ఆమోదించారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా తీసుకొచ్చిన ఈ తీర్మానం 190-0 తో నెగ్గిందంటే యూన్ మార్షల్ లా నిర్ణయాన్ని ఎంత తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అత్యయిక పరిస్థితిని నిరసిస్తూ ప్రజలు స్వచ్ఛందంగా వీధుల్లోకి వచ్చి, సైనికులను ఎదిరించి, నిరసన ప్రదర్శనలకు దిగారు. దీంతో ఎమర్జెన్సీ విధించిన ఆరు గంటల లోగానే తన నిర్ణయాన్ని యూన్ వెనక్కు తీసుకోవలసి వచ్చింది. అంతేకాదు, మరొకసారి ఇలాంటి తప్పు చేయనంటూ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పుకోవలసి వచ్చింది. రెండేళ్ల క్రితం అరకొర మెజారిటీతో గెలిచి అధ్యక్ష పదవిని చేపట్టిన యూన్.. పాలనపై పట్టు సాధించలేక అవస్థ పడుతున్నారు. జాతీయ అసెంబ్లీలో మెజారిటీ స్థానాలను విపక్ష డెమొక్రాటిక్ పార్టీ గెలుచుకుని, యూన్‌కు పక్కలో బల్లెంలా మారింది. దీనికితోడు ఇటీవల జరిగిన పలు సంఘటనలు అధ్యక్షుడి పాలనా సామర్థ్యాన్ని ప్రజలలో పలుచన చేశాయి. యూన్ పదవి చేపట్టిన కొన్ని నెలలకే రాజధాని సియోల్‌లో జరిగిన హాలోవీన్ ఉత్సవంలో తొక్కిసలాట జరిగి, దాదాపు 160 మంది మరణించారు. సరైన భద్రతా ఏర్పాట్లు చేయకపోవడం వల్లనే ఈ దుర్ఘటన జరిగిందంటూ యూన్‌ను విపక్షాలు తూర్పారబట్టాయి. ఈ ఏడాది ఆరంభంలో పని గంటల భారం ఎక్కువైందంటూ డాక్టర్లు సమ్మెకు దిగడం, తాజాగా యూన్ భార్య ఖరీదైన ఒక హ్యాండ్ బ్యాగ్‌ను బహుమతిగా స్వీకరించడం వంటివి ఆయన ప్రతిష్ఠను మసకబార్చాయి. దేశంలో రానురాను ఆకాశాన్నంటుతున్న నిరుద్యోగితకు ముకుతాడు వేయడంలోనూ యూన్ విఫలమవడం ప్రతిపక్షాల చేతికి ఆయుధంగా మారింది. చట్టసభల్లో అధికార పక్షం ప్రవేశపెట్టిన బిల్లులను అడ్డుకోవడంతోపాటు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలలో తన ప్రతిష్ఠ మసకబారేలా చేస్తున్న విపక్ష నేతలను జైలుపాలు చేసే దురుద్దేశంతో విధించిన అత్యయిక పరిస్థితి యూన్ మెడకు పాములా చుట్టుకుంది. నియంతల అరాచక పాలనలో పడరానిపాట్లు పడిన దక్షిణ కొరియా ప్రజలకు ఎమర్జెన్సీ పేరు చెబితే వెన్నులో వణుకు పుట్టుకొస్తుంది. యూన్ పాలన ప్రజాకంటకంగా ఉన్నప్పటికీ సహించిన సామాన్య జనం ఊహించని విధంగా ఎమర్జెన్సీ విధించడంతో పాత రోజులను జ్ఞప్తికి తెచ్చుకుని అప్రమత్తమయ్యారు. జనాభీష్టానికి ప్రజాప్రతినిధుల మద్దతుతోడు కావడంతో యూన్ తోక ముడవక తప్పలేదు. అయితే విపక్షాలు ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానం వీగిపోవడం తాజా పరిణామం. తీర్మానం గెలవాలంటే మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం ఉండగా, ఐదు ఓట్ల తేడాతో ఈ తీర్మానం వీగిపోయినట్లు జాతీయ అసెంబ్లీ స్పీకర్ ప్రకటించారు. ఇప్పటికిప్పుడు అవిశ్వాస తీర్మానం గెలిస్తే, ఎన్నికలు తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. అదే జరిగితే, అధికార పీపుల్ పవర్ పార్టీకి ఎన్నికల్లో పరాభవం తప్పదని పసిగట్టిన అధికారపక్ష సభ్యులు తీర్మానంపై ఓటింగ్‌ను బహిష్కరించారు. ఈ నేపథ్యంలో మరొకమారు అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెడతామని విపక్ష సభ్యులు చెప్పడాన్ని బట్టి, యూన్‌కు ముప్పు తప్పిందని అనుకోవడానికి వీలు లేదు. ఇప్పటికైనా ప్రజాభిప్రాయాన్ని మన్నించి యూన్ పదవి నుంచి తప్పుకుంటే ప్రజాస్వామ్యాన్ని గౌరవించినవారవుతారు.

# జంతు పరిరక్షణ సామాజిక బాధ్యత



హక్కులు కేవలం మనిషికే కాదు జంతువులకూ ఉండాలన్న ఉద్దేశ్యంతో యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ అనిమల్ రైట్స్‌ని ప్రకటించారు. ఈ డిక్లరేషన్‌ని 1998లో ప్రపంచ దేశాలు ఆమోదించాయి. మానవ హక్కుల దినమైన డిసెంబర్ 10న జంతువుల హక్కుల దినంగా చేయడంద్వారా మనుషులు, జంతువులు ఒకటేనన్న సందేశం అందరికీ అందించడమే ఈ దిన ప్రధాన లక్ష్యం. మాంసం కోసం, వినోదం కోసం మానవులు అనేక రకాలుగా జంతువుల ప్రాణాలు తీస్తున్నారు. తమ వృత్తులకు, అవసరాలకు జంతు వులను ఉపయోగించు కుంటూ వాటిని హింసిస్తున్నారు. ఆవు, మేక, గేదె మొదలైన జంతువులు ఎక్కువ పాలు ఇవ్వడం కోసం రసాయనాల ఇంజెక్షన్లు ఇస్తూ వానిని హింసిస్తున్నారు. జంతు సంక్షేమానికి సంబంధించి 1960లో పార్లమెంటులో చట్టం రూపొందింది. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ్యపూర్వకంగా గానీ, నిర్లక్ష్యంగా గానీ బంధించినా, ఇబ్బంది కలిగించినా శిక్షార్హులు అవుతారు. 1960 డిసెంబర్ 26 నుంచి ఈ చట్టం అమలులో ఉంది. భూమి మీద మనుషులతో పాటు ఎన్నో రకాల జంతువులూ ఉన్నాయి. వాస్తవానికి మనిషి కంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. జీవం నుండి జీవం రావడం మాత్రమే కాదు. ఒక జీవ జాతి అదే జీవ జాతి నుండి మాత్రమే ఉత్పన్నం అవుతుంది. అయితే భూమి ఆవిర్భవించిన తరవాత పుట్టిన చాలా జంతు జాతులు ఇప్పుడు లేవు. ఈ ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతు జాతులు కనుమరుగై పోతున్నాయి. మానవ మనుగడకు అనివార్యమైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధి చేయడం, ప్రధానంగా జంతువుల హక్కులను కాపాడటం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. మానవుడికి, జంతువులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ దినోత్సవం తెలియ జేస్తుంది. భారత దేశంలో పశ్చిమ కనుమలు, నల్లమల కొండలు, శేషాచలం కొండలు, హిమాలయాలు, దేశ ఈశాన్యప్రాంతం విభిన్న జంతు జీవ జాలానికి నిలయంగా ఉన్నాయి. దేశంలో అడవులు అన్యాక్రాంత మవుతున్నాయి. ఒకప్పుడు విశాలంగా ఎక్కడ చూసినా పచ్చదనంతో బాసిల్లే అటవీ ప్రాంతాలు రాను రాను కనుమరుగై పోతున్నాయి. వన్యప్రాణి సంరక్షణ చట్టానికి తూట్లు పొడుస్తూ అటవీ ప్రాణుల వేట యధేచ్ఛగా జరుగుతుంది. వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం. విచక్షణా రహితంగా అడవులు నరుకుతూ వాటి తావులను, మంచినీటి వనరులను ధ్వంసం చేస్తున్నాం. అందుకే అడవి జంతువులు గ్రామాల్లోకీ, పట్టణాల్లోకి వస్తున్నాయి. ఆహారం కోసం మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిని మార్చడం కూడా ఈ జంతు దినోత్సవం లక్ష్యాల్లో ఒకటి. జంతువులకు సహజ సిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతు జాతులను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ఇవే ప్రధానం.జంతు సంరక్షణ కోసం మన ప్రభుత్వాలు ఏటా కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి. అయితే స్మగ్లర్లు, వేటగాళ్లు.. వన్యప్రాణులు, అరణ్యాల పాలిట శాపంలా తయారయ్యారు. వీళ్ల దెబ్బకు కీకరారణ్యాలు సైతం మైదానాలుగా మారుతున్న పరిస్థితి. పరిశ్రమల స్థాపన పేరిట పెద్ద ఎత్తున అటవీ భూముల్లో పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహిస్తుండటం కూడా వన్యప్రాణుల మనుగడకు ముప్పుగా మారింది. దీంతో గూడు చెదిరిన వన్యప్రాణుల జనారణ్యం లోకి వస్తున్న పరిస్థితి. దేశంలోని జంతు సంపదను పరిరక్షించడానికి మొట్టమొదటి సారిగా 1898లో ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం మొదటి పక్షుల అభయారణ్యాన్ని తమిళనాడు లోని వేదాంతంగల్‌లో ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1935లో మొదటి వన్య ప్రాణి జాతీయ పార్కు 'హేలీ'ని ఉత్తరప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు. ఇదే పార్కును ఇప్పుడు జిమ్ కార్బెట్ పార్కు అని పిలుస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న మొత్తం జాతీయ పార్కుల సంఖ్య 102. 1976లో జరిగిన రాజ్యాంగ సవరణలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం వన్యప్రాణి సంరక్షణ పౌరుల ప్రాథమిక విధి. ఆదేశిక సూత్రాల్లో కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా వన్యప్రాణులను సంరక్షించాలని పేర్కొన్నారు. జాతీయ వన్యప్రాణి చట్టం 1972, వన్యప్రాణులను వేటాడటాన్ని పూర్తిగా నిషేధించింది. ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 1972లో వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ చట్టం ప్రకారం వన్య ప్రాణుల వేట నిషేధం. జంతువులపట్ల జాలి, పరితాపములను చూపాలని భారత రాజ్యాంగం 51 ఎ అధికరణం పౌరుల ప్రాథమిక బాధ్యతలను నిర్వచిస్తున్నది. భారత రాజ్యాంగపు 21వ అధికరణం వ్యక్తిగత స్వేచ్ఛ, జీవన హక్కులను ధృవపరుస్తున్నది. భారత పౌరులకు జంతువులను పెంచి పోషించే హక్కును ఈ అధికరణం ధృవపరుస్తున్నది. భారత పార్లమెంటు రూపొందించిన జంతువులపట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11 (1) నుండి (ఓ), ప్రకారం జంతువులను వేటాడటం, స్వాధీనం లేదా పట్టుకోవడం, ఏ జంతువునైనా అవయవమును తొలగించడం లేదా చంపడంవంటి అనేక ఇతర క్రూర చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిసారు. జంతు రవాణాలో అనవసర హింసకు పాల్పడే వారికి, జంతువులను కిక్కిరిసినట్టుగా వాహనాల్లో నింపేవారికి, జంతువుల కాళ్ళు కట్టేసి వాహనాలపై తీసుకువెళ్ళే వారికి రూ 100 లేదా మూడు నెలల కారాగార శిక్ష లేదా రెండు శిక్షలూ కలిపి విధించవచ్చు. భారత శిక్షా స్మృతి సెక్షను 428 మరియు 429 కింద జంతువులను భయపెట్టడం గాయ పరచడం చట్టవిరుద్ధం. జంతువులను లేదా జంతు సంరక్షకులను భయ కంపితులను చేయడాన్ని 1860 భారత శిక్షాస్మృతి సెక్షన్ 503 ప్రకారం తెలిసి లేదా స్పృహతో చేస్తున్న నేరంగా పరిగణిస్తారు. ఇటువంటి వారిని ఎటువంటి వారంటు లేకుండా అదుపులోకి తీసుకోవచ్చు. జంతుసంపదను పరిరక్షించడం, వాటిని వృద్ధి చేయడంతోపాటు జంతువుల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మానవ మనుగడకు అనివార్యమైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధిచేయడం, జంతువులకూ తగిన గౌరవాన్ని అందజేయడం అందరి బాధ్యత. జంతువులపట్ల మరింత మానవీయంగా ప్రవర్తించడం, ఈ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడం అవసరం, అనివార్యం.

# తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవ కారకులు

నిజాం రాజ్యంలో తొలి తెలుగు గ్రంథాలయం స్థాపన ఎప్పుడు ఎక్కడ జరిగిందో చాలా మందికి తెలియదు. అప్పటి రాంకోఠి లోగల రావిచెట్టు రంగారావు బంగాళాలో స్థాపించడం జరిగింది. నాటి వ్యవస్థాపక సమావేశానికి పాల్వంచ, భద్రాచలం సంస్థానా ధిపతి రాజా పార్థసారథి అప్పా రావు అధ్యక్షత వహించారు. ఆ గ్రంథాలయం తొలి అధ్యక్షుడుగా రాజానాయని వెంకట రంగారావు బహదూర్, కార్యదర్శిగా రావిచెట్టు రంగారావు ఎన్నికయ్యారు. మరు నాటి నుంచే రంగారావు తెలుగు గ్రంథాలయ ఆవశ్యకతను తెలుగు ప్రజానీకానికి వివరించి చెబుతూ, మంచి గ్రంథాల సేకరణకు ఉపక్రమించారు. 1897 సంవత్సరంలో రంగారావు కొందరు మరాఠీ మిత్రుల సహ కారంతో చతుర్వేదములు, దశోపనిష త్తులు, అష్టాదశ పురాణములు, కావ్యాలు, నాటకాలు, ఇతర సంస్కృత గ్రంథాలతో కూడిన 'శ్రీ శంకర భగవద్ పూజ్య పాద గీర్వాణ మంజూష' అనే గ్రంథాలయాన్ని తమ ఇంటిలోనే నిర్వహించేవాడు. తొలుత కొంతకాలం తమ బంగళా లోనే నిర్వహించబడ్డ భాషా నిలయానికి రావిచెట్టు సహధర్మచారిణి లక్ష్మీ నరసమ్మ సేవలను అందించేది. ఆమెనే శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్రభాషా నిలయముకి అవసరమైన ఇల్లు కొనడానికి 3,000 రూపాయలు విరాళ మివ్వగా, ఆ డబ్బుతో ఇప్పుడు సుల్తాన్ బజార్ లో భాషా నిలయం భవనం ఉన్న చోటనే 1910లో ఒక పెంకుటిల్లు కొని, కొన్ని మార్పులు చేసి అందులో గ్రంథాలయం నెలకొల్పడం విశేషం. రావిచెట్టు రంగారావు (డిసెంబర్ 10, 1877 – జూలై 3, 1910) తెలంగాణలో విద్యావ్యాప్తికి విశేష కృషి చేసిన ప్రముఖులు. రంగారావు 1877, డిసెంబర్ 10 న నరసింహా రావు, వేంకమాంబ దంపతులకు నల్లగొండ జిల్లా, దండంపల్లి గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు చిన్నతనంలోనే మరణించారు. ఆయన వివాహం 13వ యేట లక్ష్మీ నరసమ్మతో జరిగింది. తల్లిదండ్రుల ఆస్తిపాస్తులు మొత్తం రంగారావుకు సంక్రమించగా, తండ్రి నుంచి సంక్రమించిన 'మున్సబుగిరి' స్వీకరించి 'మున్సబుదారు' అయ్యారు. తెలుగుతో పాటు హిందీ, మరాఠీ, ఇంగ్లీషు, సంస్కృతం భాషలు నేర్చుకున్నారు. తెలుగంటే వారికి వల్లమాలిన అభిమానం. మత, సాంఘిక, రాజకీయాల్లోనూ వారికి సరైన అవగాహన ఉండేది. రంగారావు, కొమర్రాజు లక్ష్మణరావుతో కలసి శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం, పిమ్మట విజ్ఞాన చంద్రికా గ్రంథమండలిని స్థాపించారు. సంస్కృత భాషపై ఆయనకు ఎనలేని గౌరవం. ఒక సంస్కృత గ్రంథాలయాన్ని స్థాపించి, దాని అభివృద్ధికి తోడ్పడి "శ్రీ శంకర భగవత్పూజ్యపాద గీర్వాణరత్న మంజూష" అన్న పేరుతో సంస్కృత గ్రంథాలయాన్ని ఆ గ్రంథాలయంలో కలిపారు. అందులో చతుర్వేదాలు, దశోపనిషత్తులు, అష్టాదశ



పురా ణాలు, కావ్యాలు, నాటకాలు ఇత్యాది సంస్కృత ప్రబంధాలెన్నో కొనుగోలు చేసి సేకరించి పాఠకుల సౌకర్యార్థం ఉంచారు. ఆ గ్రంథా లయం తాలూకు రెండువేల రూపాయల విలువపై వచ్చే వడ్డీతో ప్రతియేట కొత్తగా వచ్చే సంస్కృత గ్రంథాలు కొనుగోలు చేసేవారు. అలా గ్రంథాలయం మొదట రంగారావు ఇంట్లోనే స్థాపించ బడింది. దాదాపు ఐదేండ్లపాటు కార్యదర్శిగా ఉన్నారు. ఎందరో దాతల వద్దకు వెళ్ళి చందాలు వసూలు చేసి, ఆరువందల రూపాయ లు నిలువ చేశారు. హైదరాబాద్ లో శ్రీకృష్ణదేవరాయల పేరిట గ్రంథాలయం స్థాపించినట్టే, 1904 జనవరి 26న రాజా నాయిని వెంకటరంగారావు బహద్దూర్ సహకారంతో హనుమకొండ లో 'రాజరాజ నరేంద్ర' గ్రంథాలయాన్ని 1904 లో స్థాపించారు. ఆ గ్రంథా లయం కోసం అనేక ముద్రణా లయాలకు, గ్రంథ విక్రయ శాలలకు లేఖలు వ్రాసి అనేక గ్రంథాలు ఉచితంగా, కొన్ని సగం ధరకు, మరికొన్ని పాతికశాతం ధరకు తెప్పించి ఇచ్చారు. హనుమ కొండలో బ్రిటిష్ పోస్టాఫీసు లేనందున గ్రంథాలను, పత్రికలను తమ పేరున హైదరాబాద్‌కు తెప్పించి హనుమకొండకు పంపేవారు. అంతే కాకుండా భాషా నిలయానికి స్వంత గృహవసతి కల్పించడానికి కూడా రంగారావు చాలా కృషి చేశారు. మునగాల రాజు, కొమర్రాజు లక్ష్మణరావుల సహచర్యంతో రంగారావు మద్రాసుకు తరచూ వెళ్ళేవారు. అక్కడ 1905 లో విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలి స్థాపించి పుస్తక ప్రచురణలు ప్రారంభించాలని నిర్ణయించారు. ముద్రణ మద్రాసులో లక్ష్మణరావు పర్యవేక్షణలో ఉండగా పుస్తకాలను చందాదారులకు చేర్చడం, వ్యాపార, రవాణా కార్యక్రమాలను రంగారావు హైదరాబాద్ నుండి స్వయంగా చేపట్టారు. కుటుంబ మంతా మద్రాసుకు తరలి వెళ్లి ఆర్నెల్లపాటు అక్కడే నివసిస్తూ గ్రంథ మండలిని అభివృద్ధికి కృషి చేశారు. రావిచెట్టు స్వదేశీ ఉద్యమాన్ని బలపరిచి, స్వదేశంలో తయారైన వస్తువుల ప్రచారానికి దృఢ సంకల్పంతో పనిచేశారు. భాషా నిలయానికి పత్రికలు, కొత్త గ్రంథాలు తెప్పించినంత మాత్రాన మాతృభాషాభివృద్ధి జరుగదని భావించి, భాషా నిలయానికి అనుబంధంగా ఒక పాఠశాలను నెలకొల్పి కొత్త పద్ధతిలో చరిత్ర, భూగోళం, గణితం మొదలైనవి తెలుగులోనే బోధించాలని ఆలోచన చేశారు. దానితో పది, పన్నెండు వేలమంది విద్యార్థులతో ఒక పాఠశాల ప్రారంభించారు. కానీ సభ్యులు చేసిన వాగ్దానాలు ఆచరణకు నోచుకోలేదు. రంగారావు చొరవ తీసుకుని, చందాల కోసం తిరుగలవలసి వచ్చింది. విద్యార్థులకు పలకలు, బలపాలు, పుస్తకాలు కొనిచ్చారు. ఫలితం లేక ఆ పాఠశాల మూత పడి పోయింది. లక్ష్మీ నరసమ్మ కూడా విద్యా వికాసానికి, సాంఘిక కార్యక్రమాలతో భర్తతో పాటు పాల్గొనేవారు. స్త్రీ విద్యకై ఇద్దరూ పాటుపడ్డారు. స్త్రీలకు కుట్టు పనులు మొదలయినవి నేర్పించి వారిలో నైపుణ్యాన్ని పెంచాలనీ విద్యాభివృద్ధి చేయూత లక్ష్యంతో 'ఆంధ్రమహిళా సంఘాన్ని స్థాపించి లక్ష్మీనరసమ్మనే దాని మొదటి అధ్యక్షురాలుగా బాధ్యతల్ని చేపట్టారు. ప్రతి శు క్రవారం వారి ఇంట్లోనే స్త్రీ విద్య, శిశుపోషణ, గృహ నిర్వహణ, పాతివ్రత్యము, ఐకమత్యము మొదలయిన అంశాలపై ఉపన్యాస కార్య క్రమాలు నిర్వహించే వారు. 1908 సంవత్సరంలో మూసీనదికి భయంకరమైన వరదలు వచ్చి హైదరాబాదు నగరాన్ని ముంచి వేయగా, ఎంతో ధన, ప్రాణనష్టం జరిగింది. ఆపద కాలంలో రంగారావు హైదరాబాద్ నగర ప్రజలకు సహాయపడి, నిరాశ్ర యులైన వారికి, వసతి సౌకర్యాలు కల్పించారు. వీరు ఎంతోమంది పేద విద్యార్థులను తన ఇంట్లో వుంచు కొని ఉన్నత చదువులు చెప్పిం చారు. అలా వారి సహాయంతో పైకివచ్చిన వారిలో ఆదిరాజు వీరభద్రరావు లాంటి వారు ఉన్నారు. రావిచెట్టు రంగారావు జీవిత చరిత్రను ఆదిరాజు వీరభద్రరావు 1910 లో 'జీవిత చరితావళి' అనే గ్రంథంలో నిక్షిప్తం చేశారు. ఇది విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి పక్షాన 1911 లో ప్రచురితమైంది. మాతృభాష, గ్రంథాలయాల అభివృద్ధి కోసం, సర్వస్వము ధారపోసిన రంగారావు తన ముప్పై మూడో ఏటనే 1910 జూలై 3వ తేదీన ఆకస్మికంగా కన్నుమూశారు.

# మందమర్రి ఏరియా జిఎం ఆఫీస్ లో.. అధికారులతో సమీక్ష సమావేశం

**అగ్ని ధార న్యూస్.మందమర్రి డిసెంబర్ 9. :** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో..జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన తేదీ: 10.12.2024 నుండి, 17.12.2024 వరకు, నిర్వహించబోయే మల్టీ డిపార్ట్ మెంటల్ సమావేశాల గురించి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో

2023-24 సంవత్సరంలో కంపెనీ సాధించిన అంశాలు

2024-25 సంవత్సరంలో కంపెనీ లక్ష్యాలు,సెప్టెంబర్ వరకు సాధించిన వివరాలు,భూగర్భ గనుల యంత్రముల వినియోగం,ఉద్యోగుల అటెండెన్స్, సింగరేణి సంస్థలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు,కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు,ముందున్న సవాళ్లు,కంపెనీ లక్ష్యాలను సాధించడానికి మనం ఏం చేయాలి,అనే తదితర అంశాల




గురించి చర్చించనున్నట్లు వారు వివరించారు. అదేవిధంగా సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి.ఎం.విజయ్ ప్రసాద్,ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్,ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం వెంకటరమణ,కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, డీజీఎంఐఈడి రాజన్న, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,డీజీఎం ఎఫ్ అండ్ ఏ ఆర్ వి ఎస్ ఆర్ కె ప్రసాద్,గనుల మేనేజర్లు ఏఐటీయూసీ నాయకులు సుదర్శన్ పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**అగ్నిధారన్యూస్. మందమర్రి మండలం డిసెంబర్ 9.**

సోమవారం చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి పిలుపు మేరకు,మందమర్రి పట్టణంలోని,ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కేక్ కట్ చేసి,సంబరాలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్,ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్లు మాట్లాడుతూ...,రాజీవ్ గాంధీ,హత్య అనంతరం కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు సోనియా గాంధీ,ప్రజలు పడుతున్న కష్టాలను ఇబ్బందులను గ్రహించి,కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టడం జరిగింది.2004లో సోనియాగాంధీ కృషివలనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగింది.ఆ సందర్భంలో..ప్రధానమంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి సోనియా గాంధీ.అలాగే తెలంగాణలో 1400 మంది విద్యార్థుల ఆత్మబలిదానం చూసి, చలించిన సోనియా గాంధీ,ఒక ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసి కూడా..మనకు తెలంగాణ ఇచ్చిన గొప్ప నాయకురాలు .పేద ప్రజల కష్ట,నష్టాలు తీరాలంటే కాంగ్రెస్ పార్టీతో సాధ్యమని తెలియజేయడం జరిగి ంది.సోనియా గాంధీ ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో,..ఉండాలని ఈ సందర్భంగా తెలియ జేయ డం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్,గుడ్ల రమేష్,కనకం రాజు,మంకు రమేష్,ఎండి పాషా,సట్ల సంతోష్ ఏటూరి సత్యనారాయణ, జమాల్పూర్ నర్సోజే, మహంత్,అర్జున్,ఎండి సుకుర్,వడ్లూరు సునీల్ కుమార్,శనిగారపు సాగర్,ఎర్ర రాజు,బుర్ర ఆంజనేయులు గౌడ్, దుర్గం ప్రభాకర్,నామిని ముత్తయ్య,అందుగుల లక్ష్మణ్,,తిరుపతి యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నత విద్య కోసం బాలికలు దరఖాస్తు సమర్పించాలి




**అగ్నిధార న్యూస్ మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ క్యాంపులో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ...విద్యా వలన కలిగే ప్రయోజనాలను గురించి వివరించి చదువుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలియజేసి హాజరైన వారిలో ఉత్సాహవంతులైన మహిళా విద్యార్థినిల నుండి ఓపెన్ టెన్త్ , ఓపెన్ ఇంటర్ కొరకై దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఇంకా ఎవరైనా పేద మధ్య తరగతి విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో మధ్యలోనే విద్యను మానేసిన వారికి తిరిగి ఉన్నత విద్యను కొనసాగించడం కొరకు ప్రభుత్వం సహాయం అందిస్తుందని చదువుకోవాలని ఆసక్తి కలిగిన విద్యార్థిని లు ఓపెన్ టెన్త్ , ఓపెన్ ఇంటర్ కొరకై దరఖాస్తు చేసుకోవాలనుకున్న విద్యార్థినిలు దరఖాస్తు తో పాటు గతంలో చదివిన విద్యార్హత సర్టిఫికెట్స్ టి.సి కుల ధృవీకరణ పత్రం ఆధార్ కార్డు రెండు పాస్ ఫోటో సైజ్ ఫోటోలను తీసుకొని సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం సుమలత, మంథని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కుమార్, సాధికారత కేంద్ర ఫైనాన్షియల్ లిటరసీ ఎస్. సంధ్య రాణి, అంగన్వాడీ సూపర్వైజర్ రజిత, ముస్త్యాల అంగన్వాడీ టీచర్ నాగమణి, విద్యార్థినీలు వారి తల్లితండ్రులు , తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జన్మదిన వేడుకలు..



**అగ్నిధారన్యూస్ మందమర్రి మండలం డిసెంబర్ 9. :** చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి ఆదేశానుసారం,తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా... మందమర్రి బీ 1,ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో,కెక్ కట్ చేసి,ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో.. మందమర్రి టౌన్ ప్రెసిడెంట్ నోముల ఉపేందర్ గౌడ్, సినియార్ నాయకుడు సొతుకు సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గోన్నారు.

# దొంగల బీభత్సం



### 11 తులాల బంగారం దొంగతనం.

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండల కేంద్రంలో బిల్లా రాజయ్య ఇంట్లో చోరీ జరగగా దొంగలు 11 తులాల బంగారం 80 తులాల వెండి తోపాటు 28 వేల రూపాయల నగదును దొంగిలించారని తెలుస్తుంది...పక్షం రోజులు గడవకముందే కమాన్ పూర్ మండల కేంద్రంలో మళ్లీ చోరీ జరిగింది.

కమాన్ పూర్ మండల కేంద్రంలోని పోస్టు ఆఫీస్ వీధిలో గల బిల్లా రాజయ్య ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పాడ్డారు. నవంబర్ 27న హైదరాబాద్ లో ఉంటున్న కుమారుడు ఇంటికి వెళ్లారు. ఆదివారం రాత్రి 9:30 గంటలకు ఇంటికి చేరుకున్నారు. ఇంటి ముందు గెట్ తీసి ఇంట్లోకి వెళ్ళగానే ఇంటి తలుపులకు గల తాళం.. పగల గొట్టబడి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగ ఇంట్లో బెడ్ రూమ్ తాళం పగలగొట్టి ఉండడంతో పాటు బీరువా పగలగొట్టి అందులోని బట్టలు బయట పడేసే ఉన్నాయి. బీరువాలో దాచుకున్న 11 తులాల బంగారం, 80 తులాల వెండి, రూ, 30 వేల నగదు.. దొంగిలించుక పోయారని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు గోదావరి ఖని టూ టౌన్ సీ. ఐ నక్క ప్రసాద్ రావు, కమాన్ పూర్ ఎస్. ఐ కొట్టె ప్రసాద్ లు పోలీస్ సిబ్బంది తో ఇంట్లో ఇంటి పరిసరాలను పరిశీలించారు. అలాగే జాగిలాలను తీసుకువచ్చి పరిశీలించారు. ఫింగర్ ప్రింట్స్ తీసి పంపించారు. 15 రోజుల క్రితం సాగి అంజలి ఇంట్లో చోరీ జరిగింది. ఒకే వాడలో రెండు దొంగతనాలు జరగడంతో చర్చనీయాంశంగా మారింది.

# కమాన్ పూర్ లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**అగ్నిధర న్యూస్ కమాన్ పూర్ :** ఏఐసీసీ అగ్ర నాయకురాలు, తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలను సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో కమాన్ పూర్ మండల కేంద్రంలో ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. సోనియా గాంధీ లేకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని, ఎన్నో త్యాగాలకు సిద్ధపడి సోనియాగాంధీ తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కలను నిజం చేసిన దేవత సోనియా గాంధీ అని మండల శాఖ అధ్యక్షుడు వైనాల రాజు సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు మాజీ ఎంపీపీలు కోలేటి మారుతి మల్యాల రామచంద్రం గౌడ్ తదితరులు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బొల్లంపల్లి తిరుపతి గౌడ్ కుక్క రవి, జంగేపల్లి కనకయ్య, తూండ్ల కనకయ్య చింతపండు మధు, గడ్డం శ్రీనివాస్, భూస తిరుపతి, అనవేన వేణు, తంగేనపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెంచికల్ పేట్ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడికి షాకాజ్ నోటీస్..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్, :**కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట్ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులుగా కొనసాగుతున్న ఇరుగురాల శేఖర్ కు ఆ పార్టీ మండల అధ్యక్షులు వైనాల రాజు సోమవారం షాకాజ్ నోటీసును కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చొప్పరి శేఖర్ పై ఎందుకు అకారణంగా చేయి వేసుకొన్నారు. ఈ విషయం కాంగ్రెస్ పెద్దల దృష్టికి వెళ్ళింది. వారి ఆదేశాల మేరకు ఎందుకు పెంచికల్ పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నుండి తొలిగించవద్దో వివరణ ఇవ్వాలని షాకాజ్ నోటీసు జారీ చేశారు. ఇందుకు సంబందించిన వివరణ 24 గంటల్లో ఇవ్వాలని, లేని యెడల తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని నోటీసులో వెల్లడించారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



### కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్.

**అగ్నిధారన్యూస్, గోదావరిఖని :** సోమవారం రోజు గోదావరిఖని స్థానిక కోర్టు ఆవరణంలో అఖిలభారత కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో.. మున్సిప్ కోర్టు ముందు కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గడమల్ల వరలక్ష్మి సోనియా గాంధీ జన్మదిన కేక వారి చేతుల మీదుగా కట్ చేసి అనంతరం మాట్లాడుతూ.... నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను తీర్చిన గొప్ప నాయకురాలు రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరగవుతుందని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి తన గొప్పతనాన్ని చాటుకున్న నాయకురాలు అని అన్నారు. ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కోరుతూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం కరీంనగర్ వరంగల్ లాగా సిటీల అభివృద్ధి ఇస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జవ్వడి శ్రీనివాస్, లీగల్ సెల్ కన్వీనర్ ముష్క రవికుమార్, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు మాదాసి శ్రీనివాస్, పాత అశోక్, దేశెట్టి అంజయ్య, గొటో నరేష్ ,అరుణ్, జగిరి రాజయ్య, నూనె సత్యనారాయణ, ప్రకాష్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో... కౌలు రైతుల తిప్పలు

### మా మొర ఆలకించే నాధుడే లేడా...



**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం. డిసెంబర్ 9. :** మంచిర్యాల జిల్లా: మందమర్రి మండలం, అందుగుల పేట గ్రామం చెరువు ఆయకట్టు సమీపంలో.. దాదాపు 200 ఎకరాల పత్తి,వరి పంటలను రైతులు సాగు చేస్తున్నారు.15 రోజుల క్రితం దాదాపు 300 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని సేకరించిన రైతులు,సమయానికి ధాన్యాన్ని కొనుగోలు చేసే వ్యవసాయ అధికారులు రాకపోవడంతో ..మొన్న కురిసిన అకాల వర్షంతో వరి ధాన్యం వర్షపు నీటితోతడిచిపోవడంతొ, రైతన్నలు లబోదిబో అంటున్న అటువైపు తొంగి చూడని అధికారులు. అధికార పార్టీ నాయకులు తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు తమ ఆవేదనని వ్యక్తం చేస్తున్నారు. కనీసం వరి ధాన్యం తడవకుండా సబ్సిడీ ద్వారా... అందించే పరదాలు ఏమవుతున్నాయో! రైతులకు సబ్సిడీ ద్వారా.. పరదాలను అందించిన దాకాలాలే లేవు.గత కొన్ని సంవత్సరాల క్రితం ఈ గ్రామంలో..ఐకెపి సెంటర్ ఉండేది. ఇప్పుడు ఐకెపి సెంటర్ లేకపోవడం బాధాకరం. వ్యవసాయ భూములను కౌలుకు తీసుకున్న రైతులు వారి పరిస్థితి మరి దయనీయంగా మారడంతో, అందుగుల పేట గ్రామ రైతులు ఇకనైనా.. ప్రభుత్వ వ్యవసాయ అధికారులు వచ్చి, అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, తమను ఆదుకోవాలని తమ బాధను మొరపెట్టుకుంటున్నారు. కనుక ప్రభుత్వం వెంటనే కౌవులు రైతులను ఆదుకోవాలని కోరుకుంటున్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల లాభాలవాట చెల్లింపు




**అగ్నిధారన్యూస్. మందమర్రి మండలం.డిసెంబర్ 9.:** మందమర్రి:12న,రిటైర్డ్ ఉద్యోగులకు లాభాలవాట చెల్లింపుసింగరేణిలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో నుంచి 33 శాతం వాటాను,ఈ నెల 12న చెల్లించేందుకు యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది.ఏప్రిల్ 2024 ఒకటి నుంచి సెప్టెంబర్ 30 వరకు రిటైర్డ్ ఉద్యోగులకు లాభాల వాటా చెల్లిస్తారని పేర్కొన్నారు.గత కొన్ని నెలలుగా రిటైర్డ్ ఉద్యోగులకు 33 శాతం లాభాల్లో వాటా చెల్లించాలని,తాము చేసిన విజ్ఞప్తి మేరకు యాజమాన్యం అంగీకరించిందని, ఏఐటియూసి నాయకులు తెలిపారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ




**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** జాతీయ కరాటే పోటీల్లో అమనగల్లు మండల కేంద్రానికి చెందిన సోను కరాటే అకాడమీ, విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరించారు. హైదరాబాద్ యూసుఫ్ గూడలోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన మొదటి ఇంటర్నేషనల్ మార్షియల్ ఆర్ట్స్ ఓపెన్ ఛాంఫియన్ షిప్ లో సోను కరాటే అకాడమీ విద్యార్థులు గోల్డ్ మెడల్ పతకాలు సాధించినట్లు సోను కరాటే అకాడమీ మాస్టర్ సోను తెలిపారు. ఈ పోటీల్లో ప్రణవి, దీక్షిత, శ్రవంతి, పింకీ, అరుణ, అస్మిక, హిందు, పల్లవి, గాయత్రి, నిహారిక, జస్విక బంగారు పతాకాలు సాధించారు. అదే విధంగా వైశాలి, అశ్విని సిల్వర్ పతకాలు సాధించినట్లు మాస్టర్ సోను తె లిపారు. ఈ పోటీల్లో సోను అకాడమి నుంచి 14 మంది విద్యార్థులు పాల్గొంటే 11 మంది బంగారు పతకాలు, 3 మందికి సిల్వర్ పతకాలు సాధించడంతో సంతోషంగా ఆమె తెలిపారు.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి



**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** రైతులకు ఇబ్బందులు కలగకుండా వరిధాన్యం కొనుగోలు చేపట్టాలని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత సూచించారు. ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఏఎంసీ చైర్ పర్సన్ యాట గీత సందర్శించారు. ఈ సందర్భంగా యాట గీత మాట్లాడుతూ కోనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, టెంట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, టార్పాలిన్ కవర్లు గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలన్నారు. నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కోనుగోలు చేయాలని తెలిపారు. రైతులు పండించిన ధాన్యం గ్రేడ్-ఏ రకానికి రూ.2320, సాధారణ రకానికి రూ.2300 అదే విధంగా సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని ఆమె తెలిపారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని దళారులను నమ్మి మోసపోవద్దని ఆమె రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ డ్డి, ఏఈవోలు ఉన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మండలలో ఘనంగా నిర్వహించారు. సోమవారం తలకొండపల్లి మండలం కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో తెలంగాణ ఇచ్చిన తల్లి జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం డీజే పాటలతో గల్లి గల్లి తిరుగుతూ సోనియా గాంధీ చేసిన త్యాగాన్ని చాటి చెప్పారు. తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు మహిళా కలిసి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం మరియు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దలు, మహిళా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాజీ సర్పంచులను ముందస్తు అరెస్ట్ చేసిన ఎస్సై నారాయణ




**అగ్నిధారాన్యూస్"( సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల్ తెలంగాణ రాష్ట్ర సర్పంచుల జేఏసీ పిలుపుమేరకు తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న రైకొడ్ మండల సర్పంచులు హైదరాబాద్ బయలుదేరకుండా ఎస్సై నారాయణ వారి ఇంటిదగ్గర అరెస్టు చేసి రాయికొడ్ పోలీస్ స్టేషన్ కు తరలించినారు ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ గ్రామ ప్రథమ పౌరులుగా సర్పంచులుగా ఐదు సంవత్సరాలు గ్రామ ప్రజలకు సేవ చేసి సొంత డబ్బులతో గ్రామ అభివృద్ధి పనులను చేసినాము చేసిన పనుల డబ్బులను విడుదల చేయమని అడుగుతే చీటికిమాటికి ముందస్తు అరెస్టులు చేయడం అవమానించడమే అని ఇది మంచి పద్ధతి కాదని తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మాజీ సర్పంచ్ లు ప్రవీణ్ కుమార్ శంకర్ శివ బీ ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అందోల్ నియోజకవర్గం బిజెపి అధ్యక్షులు జగదీశ్వర్ పటేల్



**అగ్నిధారాన్యూస్ "(సంగారెడ్డి)"** ఉమ్మడి మెదక్ జిల్లా సంగారెడ్డికి జవహర్లాల్ నెహ్రూ పాఠశాలను ఏర్పాటు చేయడానికి కేంద్రం క్యాబినెట్ ఆమోదం తెలిపింది ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జోగిపేట్ అందోల్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్ పటేల్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ , మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుకు జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు అభినందనలు తెలియజేశారు

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



## పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్

అగ్నిధార న్యూస్ (సంగారెడ్డి జిల్లా) జహీరాబాద్ నియోజకవర్గ ము జహీరాబాద్ పట్టణం పస్తాపూర్ లోని ఎస్వీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో జహీరాబాద్ నియోజకవర్గ 991 మంది లబ్ధిదారులకు ఈరోజు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ ,సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి .ఇట్టి కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆయా మండల అధ్యక్షులు,మాజీ జెడ్పీటీసీలు,మాజీ యం.పి.పిలు,మాజీ యం.పి.టి.సిలు,మాజీ సర్పంచ్ లు ,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ పట్టణంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.



అగ్నిధార న్యూస్ ( సంగారెడ్డి జిల్లా) జహీరాబాద్ నియోజకవర్గ ము, జహీరాబాద్ పట్టణంలో సోనియా గాంధీ 79 వ, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి (కెక్) కటింగ్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ , తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి లు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో జహీరాబాద్ ఆయా పట్టణ మరియు పార్టీ అధ్యక్షులు,మాజీ మున్సిపల్ చైర్మన్ లు,మాజీ యం.పి.టి.సిలు,మాజీ సర్పంచ్ లు,మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా మరియు నియోజకవర్గ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

## మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని ఇందిర నగర్ కాలానికి చెందిన వురే లక్ష్మయ్య అనారోగ్యంతో బాధపడుతూ, మరణించడం జరిగింది. పార్థిహ దేహానికి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతుని దహన సంస్కాలకు ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో,కౌన్సిలర్ సైదులు గౌడ్, ఆంజనేయులు, రాజు గౌడ్, శేఖర్, వెంకటయ్య, మోహన్ గౌడ్, కృష్ణ చంద్రకీరన్, శ్రీను గౌడ్, ఆనంద్, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి




అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) : తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన ఆయిల్ లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతురాలి ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3,000 మూడువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మరియు శతాబ్ది టౌన్షిప్ అధినేత కాంగ్రెస్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి 4000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి 2000 రూపాయలు ,సింగల్ విండో మాజీ డైరెక్టర్ తిరుమణి కృష్ణయ్య గౌడ్ 1000 రూపాయలు, కాంగ్రెస్ నాయకుల సహాయంతో మృతు రాలి కుటుంబ సభ్యులకు మొత్తం 10000 వేల రూపాయలు అంద జేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్లి కేడి అంబాజీ, మాజీ ఉపసర్పంచ్ అజీజ్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.అబ్బాస్, నాయకులు తిరుమణి కృష్ణయ్య గౌడ్, ఏ. రవీందర్ గౌడ్, చింతకాయల లక్ష్మణ్, నసిర్, లచ్చయ్య గౌడ్, నారాయణ గౌడ్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయంచేస్తే సహించం

## అన్యాయం జరిగిన జగదీశ్వరి న్యాయం చేయాలి

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

## డిహెచ్పిఎస్ జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :** గోదావరిఖని విఠల్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రం (113)లో గత 12 ఏళ్లుగా ఆయాగా పని చేస్తున్న జగదీశ్వరికి అన్యాయం జరిగిందని స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఆవరణలో గత రెండు మూడు రోజుల నుండి ఆమెకు మద్దతుగా అంగన్వాడీ టీచర్లు, సహాయకులు నిరసన చేయడం, జరుగుతుందని. ఏఐటీయూసీ కాంట్రాక్ట్ సంఘం గౌరవ అధ్యక్షులు ఏం. ఏ గౌస్, డిహెచ్పిఎస్ జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్ లు సోమవారం రోజున ప్రజావాణిలో జిల్లా అదనపు కలేక్టర్ వేణుకి ఫిర్యాదు చేశారు.

జగదీశ్వరి అనే మహిళ ఆ యాగ పని చేస్తున్న కేంద్రానికి సంబంధించిన టీచర్ వేరే ప్రాంతానికి బదిలీ అయిందని, తనకు పదో తరగతి అర్హత ఉందని, ఇదే కేంద్రానికి తనను ప్రమోట్ చేయాల్సి ఉండగా, మార్కండేయ కాలనీలోని ఓ కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న మరో ఆయాను కొంత మంది అధికారులు అవినీతికి పాల్పడి ప్రమోట్ చేశారని ఆరోపణలు ఉన్నాయని, ఇటీవల జిల్లా కలెక్టర్ కి కూడా జగదీశ్వరి ఫిర్యాదు చేసినప్పటికీ సంబందించిన శాఖ ఉన్నతాధికారులు డి డబ్ల్యూ ఓ, స్థానిక సిడిపిఓ లు నిర్లక్ష్యం చేస్తూన్నారని దినేష్ ఆరోపించారు. విఠల్ నగర కేంద్రంలోని జగదీశ్వరి అనే ఆయాకు పదోన్నతి ఇవ్వడంలో పెద్ద మొత్తంలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయని, ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయి సమగ్ర విచారణ జరిపితేనే వాస్తవాలు బయట పడుతాయని అన్నారు. అలాగే అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు ఇటీవల పని ఒత్తిళ్లతో పాటు వేధింపులు కూడా ఎక్కువైనట్లు ఆరోపణలు వస్తున్నాయని, స్థానిక సిడిపిఓ, యుడిసి, డి డబ్ల్యుఓ పై సమగ్ర విచారణ చేయాలి ఇట్టి సమస్య పై విజిలెన్స్ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు అండగా ఉండవలసిన అధికారులు సిడిపిఓ యూ డి సిని వెంటనే ఈ ప్రాంతం నుంచి విచారణ చేసి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రాలకు కిరాయి కూడా సుమారు 10 నెలల నుండి కిరాయిలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అంగన్ వాడిలు అప్పులు చేసి కిరాయిలు కడుతున్నారని వారికి ప్రభుత్వం నుండి రెంట్ల వచ్చే విధంగా చూడాలని అన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది . అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేక నిర్వహించి ప్రజలకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి , డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి, ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య గుప్తా, డిసిసి జిల్లా కార్యదర్శి రవీందర్ యాదవ్, మార్కెట్ డైరెక్టర్ ఎండి అజీమ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ , రమేష్ , మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి అరీఫ్ , మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు, తాలూకా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరేష్, మండల యువన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ రఘురాములు, డేవిడ్, రాములు, మాజీ సర్పంచ్ శ్రీశైలం, మాజీ సర్పంచ్ రమేష్ , మోహన్ రెడ్డి కృష్ణారెడ్డి ,శ్రవణ్ కుమార్ రెడ్డి , అనిల్, కరుణాకర్, శివాజీ, శంకర్, రాజేందర్, వెంకటేష్, ప్రవీణ్ రెడ్డి, సురేష్, శివ, తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు అందుకున్న సురేష్



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** పెద్దపల్లి జిల్లా ఇందిరమ్మ కాలనీకి చెందిన సమతా సైనిక దళ్ ఎన్ టి పి సి పట్టణ కమిటీ అధ్యక్షుడు ముడిమడుగుల సురేష్ భారతీయ దళిత సాహిత్య అకాడమీ వారి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ 2024 అవార్డును అందుకున్నారు. ఈ మేరకు సోమవారం న్యూఢిల్లీలోని పంచశీల ఆశ్రమంలో జరిగిన 40 వ భారతీయ దళిత రైటర్స్ కాన్ఫరెన్స్ సమ్మేళన కార్యక్రమంలో భారతీయ దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు ఎస్పి సుమానాక్షర్, రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ మను సురేష్ కి అవార్డు ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఐడియాలజీని వ్యాప్తి చేస్తూ విద్య, వైద్యం ఉపాధి అందరికీ దక్కాలి అనే తలంపుతో పనిచేస్తున్న సేవలను గుర్తించి అవార్డు ప్రధానం చేసినట్లు తెలిపారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అవార్డుకి ప్రమోట్ చేసిన సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, మార్షల్ దుర్గం నగేష్ కు, అవార్డు ఇచ్చిన భారతీయ దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు ఎస్పీ సుమనాక్సర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ మనులకు ధన్యవాదములు తెలిపారు. ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని పేర్కొన్నారు.

# సిపిఐ శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి.

## సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర సదానందం.

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా డిసెంబర్ 26 నుంచి ఏడాది పాటు శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని శత జయంతి ఉత్సవాలను పార్టీ శ్రేణులు,ప్రజలు విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక భాస్కరరావు భవన్లో జరిగిన సిపిఐ రామగుండం నగర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.

పేదవారి పక్షాన అనేక పోరాటాలు నిర్వహించి అనేక త్యాగాలు చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని వంద సంవత్సరాలు నిండిన ఏకైక పార్టీ కూడా అని పేద ప్రజల అభ్యున్నతికి అనేకమంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగాలను సైతం చేశారని అన్నారు.దున్నే వాడికే భూమి కావాలని నినదించి లక్ష



ఎకరాల భూములను పేద ప్రజల కు పంపిణీ చేసిన ఘనత భారతదేశంలో ఒక సిపిఐకే దక్కిందని ఆయన అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి నిజాం నవాబులను,రజాకార్లను తరిమి కొట్టిన ఘనత సిపిఐ కే దక్కిందని అన్నారు.నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు ఎర్రజెండా అండగా నిలిచిందని తెలిపారు.అలాగే ఈనెల 12 న పెద్దపల్లి జిల్లాలోని సిపిఐ శాఖా కార్యదర్శులకు పెద్దపల్లి జిల్లా కేంద్రం లో రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు.గోదావరి ఖని లో ఈనెల 15న జనరల్ బాడి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.2025 పార్టీ సభ్యత్వం డిసెంబర్ 31 లోపు పూర్తి చేయాలని కోరారు.

సిపిఐ నాయకులు నగర సహాయ కార్యదర్శి కామ్రేడ్ తాళ్ళ పెల్లి మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోసిక మోహన్,జిల్లా మాజీ కార్యదర్శి కామ్రేడ్ గౌతం గోవర్ధన్,నగర కార్యదర్శి కామ్రేడ్ కే.కనకరాజ్, కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ మడి కొండ ఓదేమ్మ, టి.రమేష్ కుమార్,అసాల రమ,శనిగరపు చంద్ర శేఖర్,మార్కాపురి సూర్య,రేనికుంట్ల ప్రీతం, పడాల కనక రాజు, సిరిసిల్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



## మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్

**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో కేకు కటింగ్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు, నిరుద్యోగులు , ఉద్యోగులు, సకలజనుల పోరాటాల మూలంగా,ప్రొఫసర్ జయశంకార్ ,మలిదశ ఉద్యమంలో శ్రీకాంత చారి లాంటి వారు, తెలంగాణ కోసం మరణించడం ద్వారా, తెలంగాణ ఉద్యమకారుల బలిదానాలకు చూసి చలి%శీ%చిన, సోనియాగాంధీ పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టం జరిగింది. ఆ బిల్లును ప్రతిపక్షాలు కొంత మంది వ్యతిరేకించిన మోజు వాని ఓటు ద్వారా పార్లమెంటు లోబిల్లు ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించినటువంటి తెలంగాణ ప్రదాత సోనియమ్మ కి మరొక సారి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో,మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్,మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి ,మైనార్టీ సెల్ నాయకులు రషీద్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శేఖర్,శ్రీను యాదవ్,తది తరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ నాయకుడు మట్ట భరత్ గౌడ్ కి సన్మానం




## ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన మట్ట భరత్ గౌడ్ ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అభినందించారు. సోమవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన భరత్ గౌడ్ ను శాలువాతో సత్కరించి సన్మానించి అభినందించారు. యువజన కాంగ్రెస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాటుపడాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు.అనంతరం వెల్ద%శీ% ండ మండల కేంద్రంలో నీ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన మట్ట భరత్ గౌడ్ నీ సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతీలాల్ నాయక్,సీనియర్ మట్ట వెంకటయ్య గౌడ్,మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి,రషీద్,యువజన కాంగ్రెస్ నాయకులు సతీష్, ఆనంద్, దినేష్, ఎంపీ అజార్, మహేష్, ఎండి దస్తగిరి, పుట్ట శివ, భయ్యా సాయి, జీవన్, అఫ్రోజ్, అశోక్, శ్రీకాంత్, నింటశివ, వెంకటేష్, సమీర్, పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని పాలమూరు చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పాల్గొని కేకు. కట్టింగ్ చేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ,తెలంగాణ ఇచ్చినా దేవత సోనియా గాంధీ అన్నారు.తెలంగాణ రాష్ట్రం రాకుంటే కేసీఆర్ ముఖ్య మంత్రి కలేక పోవు అని వారు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మాజీ జడ్పీటీసీ అశోక్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ లు, మార్కెట్ డైరెక్టర్ లు, మరియు యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డు అందుకున్న విశ్వనాథ్

**అగ్నిధార న్యూస్,(యైటింక్లైయిన్ కాలనీ), డిసెంబర్ 9: :** పెద్దపల్లి జిల్లా యైటింక్లైయిన్ కాలనీకి చెందిన సమతా ఫౌండేషన్ సభ్యుడు దుర్గం విశ్వనాథ్ భారతీయ దళిత సాహిత్య అకాడమీ వారి మహాత్మ జ్యోతిభా పూలే (2024) నేషనల్ ఫెలోషిప్ అవార్డును అందుకున్నారు. ఈ మేరకు సోమవారం న్యూఢిల్లీలోని పంచశీల ఆశ్రమంలో జరిగిన 40 వ భారతీయ దళిత రైటర్స్ కాన్ఫరెన్స్ సమ్మేళన కార్యక్రమంలో భారతీయ దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు ఎస్పి సుమానాక్షర్, రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ మను విశ్వనాథ్ కి అవార్డు ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్య వైద్య ఉపాధి అందరికీ దక్కాలి అనే తలంపుతో పనిచేస్తున్న విశ్వనాథ్ సేవలను గుర్తించి అవార్డు ప్రధానం చేసినట్లు తెలిపారు. అనంతరం విశ్వనాథ్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అవార్డుకి ప్రమోట్ చేసిన సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ కు, అవార్డు ప్రధానం చేసిన భారతీయ దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు ఎస్పీ సుమనాక్సర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ మనులకు ధన్యవాదములు తెలిపారు. ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , మహాత్మ జ్యోతిబాపూలే ల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని పేర్కొన్నారు.

## ఉద్యమకారులకు న్యాయం చేయాలి

**ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్,**
**జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్**

**పెద్దపల్లి :** తెలంగాణ రాష్ట్ర సాధనలో పోరాడిన ఉద్యమకారులకు న్యాయం జరగాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆకాంక్షించారు. పెద్దపల్లి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద సోమవారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఉద్యమ కళాకారులకు, ఇంటి స్థలాలు, రూ. 25 వేల పెన్షన్, బస్సు పాస్, హెల్త్ కార్డ్ తోపాటు జార్ఖండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్న విధంగా అన్ని సంక్షేమ పథకాలలో 20 శాతం వాటా ఇస్తామని చెప్పినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు డబ్బేట చంద్రకళ, తాడూరి శ్రీమాన్, రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్, రాష్ట్ర సెక్రటరీ బింగి రాజు, పెద్దపల్లి ఉపాధ్యక్షులు మంద భాస్కర్ యాదవ్, మూల మల్లేశం, చింతకుంట వెంకటరెడ్డి, చర్లపల్లి సురేష్, గోష్కల రమేష్, కళా విభాగం జిల్లా అధ్యక్షులు తూండ్ల రాజయ్య, దుబాసి శ్రీనివాస్, బందరు సంపత్, తూముల నంబారావు, శ్రీనివాస్, బూర్ల ధనంజయ్, కల్వల తిరుపతి, దామ సదయ్య, తిరుపతి, సదానందం, తిరుపతి, చంటి నర్సక్క, కర్నాటి సీతక్క, లలితా ఠాగూర్, జ్యోతి ఠాగూర్, బొరగాని విద్యాసాగర్, రూప ఠాగూర్, గుజ్జుల పద్మ, రౌతు సందీప్, సంజయ్, అజయ్ కుమార్, మల్లేశం, కల్వల రవీందర్, అడ్లూరి హరిత, కలవల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## హామీల విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలు

**సంగారెడ్డి :** సంగారెడ్డి లో టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యం లో స్థానిక. ఆర్ అండ్ బి అతిథి గ్రూహం లో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు జరిగాయి.

జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు అన్ని వర్గాల సమక్షం లో ఘనంగా నిర్వహించాం. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే నాయకత్వం లో శాసన సభ ఎన్నికల సమయం లో ఇచ్చిన ఆరు గ్యారంటీ ల అమలకు కట్టుబడి ఉన్నాం. . సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మాటలు విశ్వసించి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి కట్టబెట్టారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి ఏడాది పూర్తయ్యింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుండే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం అయ్యిందని అన్నారు. మరో హామీ రైతు రుణ మాఫీ సైతం దాదాపుగా పూర్తయ్యింది. ఐదువందల కే గ్యాస్ సిలెండర్, రెండు వందల యూనిట్ల విద్యుత్ హామీ సైతం అమలవుతోంది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మాట ఇస్తే తప్ప రు. అందుకు నిదర్శన మే తెలంగాణ ఏర్పాటు. ఒక రాష్ట్రం లో నష్టం జరుగుతుందని తెలిసినా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు హామీ నీ నిలబెట్టుకున్నారు. హామీల విషయం లో ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు, ప్రజలెవరూ ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు. సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామని అన్నారు.

## చదువు ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

**ఉన్నత విద్య కోసం బాలికలు దరఖాస్తు సమర్పించాలి**
**జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ**

**మంథని :** చదువుకొనడం ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చుని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం పెద్దపల్లి ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ విద్యా వలన కలిగే ప్రయోజనాలను గురించి విద్యార్థులకు వివరించారు. మంథని మండలంలోని వివిధ గ్రామాలలో మధ్యలో చదువు ఆపేసిన ఉత్సాహవంతులైన మహిళా విద్యార్థినిల నుండి ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ కొరకై దరఖాస్తులను స్వీకరించడం జరిగింది,

## 82ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో.. ఘనంగా సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలు

**కేక్ కట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు**
**తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కలను సాకారం చేసిన తల్లి అంటూ.. నేతల శుభాకాంక్షలు**

**ఖమ్మం:** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 78వ జన్మదినోత్సవాన్ని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును.. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ కట్ చేశారు. అనంతరం పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ..60 ఏళ్ల పోరాటాన్ని గౌరవించి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సోనియమ్మ ఏర్పాటు చేశారని తెలిపారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా తల్లి పాత్ర పోషించారని గుర్తు చేశారు. అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పుడూ సోనియమ్మకు తెలంగాణ అంటే ప్రత్యేక అభిమానమని, అంతకుమించిన అనుబంధమని అన్నారు. ఆవిడ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని కోరుకుంటూ పార్టీ నాయకులు, శ్రేణులంతా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నాయకులు మిక్కిలినేని నరేందర్, మందడపు మనోహర్, తాళ్లూరి రాము, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఉమ్మినేని కృష్ణ, లింగాల రవికుమార్, ఎయిర్టెల్ నరసింహారావు, జిల్లా సాంస్కృతిక విభాగ కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు అందుకున్న ప్రమీల

**నిస్వార్థ సేవలకు, విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే అవార్డు**
**భారతీయ దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు ఎస్.పి సుమనాక్షర్**

**అగ్నిధార న్యూస్,(రామగుండం):** పెద్దపల్లి జిల్లా రామగుండం మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీకి చెందిన సమత ఫౌండేషన్ నిర్వాహకురాలు దుర్గం ప్రమీల సావిత్రిబాయి పూలే జాతీయ అవార్డు - 2024 ను అందుకున్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని పంచశీల ఆశ్రమంలో సోమవారం జరిగిన భారతీయ దళిత సాహిత్య అకాడమీ 40 వ రాష్ట్రీయ రైటర్స్ కాన్ఫరెన్స్ లో జాతీయ అధ్యక్షుడు ఎస్. పి సుమనాక్షర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ ల చేతుల మీదుగా ప్రమీల ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు



సుమనాక్షర్ మాట్లాడుతూ దుర్గం ప్రమీల - నగేష్ గత 20 సంవత్సరాలుగా ఎందరో నిరుపేద లకు సహాయ సహకారాలు అందిస్తూ, విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని, ఉన్నత విద్య చదివే విద్యార్థులకు అండగా నిలిచి పలు సూచనలు చేయడంతో పాటు తమ వంతు ఆర్థిక సహాయం కూడా అందిస్తున్నారని అన్నారు. సామాజిక సేవకురాలుగా, ఒక ఉపాధ్యాయురాలుగా ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ ల విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దుర్గం ప్రమీల మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి ఈ అవార్డుకి ప్రమోట్ చేసిన భారతీయ దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ మను కు , అవార్డు అందించిన జాతీయ అధ్యక్షులు ఎస్పీ సుమనాక్షర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు ప్రదానంతో మరింత బాధ్యత పెరిగిందని తన శక్తి వంచన మేరకు పేదలకు సేవ చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ప్రమీలకు మండల పరిధిలోని పలువురు ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# మోతే వాగు శివారులో తాటి ఈత చెట్లను తొలగించే ప్రయత్నాలను ఆపాలి

**కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన గౌడ సంఘం నాయకులు**

**జగిత్యాల :** జగిత్యాల జిల్లా మోతే గ్రామ శివారులోని వాగుకు ఆనుకొని ఉన్న తాటి ఈత చెట్లను తొలగించాలని ప్రయత్నిస్తున్నారని వాటిని కాపాడాలని తిమ్మాపూర్,మోతె గ్రామాల గౌడ సంఘం నాయకులు జగిత్యాల జిల్లా కలెక్టర్ కు సోమవారం వినతి పత్రం చేశారు. వినతి పత్రంలో తెలిపిన వివరాల ప్రకారం మోతే గ్రామ శివారులోని వాగుకు ఆనుకొని ఉన్న భూమిలో అధిక మొత్తంలో తాటి ఈత చెట్లు ఉన్నాయని, ఆ భూమి యజమాని వాగును మొరంతో నింపి కబ్జా చేసి గృహ నిర్మాణాలు చేపట్టేందుకు మోతే గ్రామపంచాయతీ అనుమతికి దరఖాస్తు చేసుకోగా గ్రామపంచాయతీ అధికారులు మోకాపై పరిశీలన జరగకుండానే అనుమతులు ఇచ్చినట్లు తెలిసిందని కనీసం సంబంధిత గౌడ సంఘం నాయకులకు సమాచారం ఇవ్వకుండా తాటి ఈత చెట్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని తిమ్మాపూర్ మోతే గౌడ సంఘం నాయకులు పేర్కొన్నారు. తాటి ఈత చెట్లు తొలగించడం వల్ల గౌడ సంఘంలో ఉన్నటువంటి కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గౌడ కులస్తులు దాదాపు 150 మందికి పైగా జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడే దుస్థితి నెలకొంటుందని తెలిపారు. ఈ విషయంపై సంబంధిత తహసిల్దార్ మోఖాపై పరిశీలన జరిపి న్యాయం చేసేలా చేయాలని అదేవిధంగా ఆబ్కారి శాఖ సూపరింటేండుకు ఆదేశాలు జారీ చేసి తాటి ఈత చెట్లను తొలగించే ప్రయత్నాన్ని విరమింప చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో



జగిత్యాల గౌడ సంఘం అధ్యక్షులు పంజాల తిరుపతి గౌడ్, మోతె అధ్యక్షుడు పెరుమాండ్ల రామకృష్ణ గౌడ్, తిమ్మాపూర్ అధ్యక్షుడు కాసారం కిషన్ గౌడ్, డైరెక్టర్ కోల కిషన్ గౌడ్, గౌడ సంఘం నాయకులు కొత్తకొండ అంజయ్య గౌడ్, పెరుమాండ్ల వెంకటరమణ గౌడ్, కాసారపు రాజా గౌడ్, నాగుల భాస్కర్ గౌడ్, నగేష్ గౌడ్, పర్శ రామ్ గౌడ్, కె మహేష్ గౌడ్, బుర్ర శివకుమార్ గౌడ్, పి శ్రీనివాస్ గౌడ్, సి హెచ్ ప్రవీణ్ గౌడ్, కె వీరమల్లు గౌడ్, రమేష్ గౌడ్, సురేష్ గౌడ్, దేవయ్య గౌడ్, పలువురు జగిత్యాల, తిమ్మాపూర్, మోతే గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**

**ఖమ్మం :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డిఆర్వో ఎం. రాజేశ్వరి తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులు చింతల చెర్వు కోటేశ్వరరావు గత ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకం కోసం చెల్లించిన వాటా ధనం మాత్రమే తిరిగి అందించారనీ, ప్రభుత్వ హామీ ప్రకారం పథకాన్ని వంద రోజుల్లో నగదు బదిలీ రూపంలో అమలు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు దరఖాస్తు చేసుకోగా, సంబంధిత శాఖ ఓ.ఎస్.డి. కి ఉన్నతాధికారులకు దరఖాస్తు పంపాల్సిందిగా అదనపు కలెక్టర్ సూచించారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన తోటకూరి భద్రమ్మ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 56/1లో 9 ఎకరాల 36 గుంటల భూమి తన భర్త పేరు మీద ఉందని, తన భర్త మరణించినందున సదరు భూమిని తన పేరున బదలాయించా లని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీవోకు రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ఏన్కూరు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన వై. లక్ష్మి తనకు ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల షెడ్డు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం



పుట్టకోట ప్రాంతానికి చెందిన ఎస్.కే. సైదా తనకు ప్రమాదంలో ఎడమ కాలు విరిగిందని, తనకు ట్రై సైకిల్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రకాశ్ నగర్ ప్రాంతానికి చెందిన షేక్ సైదాబీ తాను దివ్యాంగురాలని, తన భర్త చనిపోయారని, తనకు డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, తదితరులు పాల్గొన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com